ప్రజాశక్తి

మంగళవారం 9 డిసెంబరు 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా









బిజెపి వర్సెస్ టిడిపి

- వాజ్‌పేయి విగ్రహంపై వివాదం
- మచిలీపట్నంలో ఉద్రిక్తత

నల్లజెండాలు ప్రదర్శిస్తూ నిరసన తెలుపుతున్న బిజెపి కార్యకర్తలు; సర్కిల్‌లో ప్రతిష్టించేందుకు ఎన్‌టిఆర్ విగ్రహాన్ని తీసుకెళుతున్న టిడిపి కార్యకర్తలను అడ్డుకుంటున్న పోలీసులు (కింద)

మోసాలు...లంచాలు

- రెవెన్యూ చిక్కులు పరిష్కరించాలి
- ప్రజాసమస్యల పరిష్కార వేదికలో వినతులు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

వ్యాపారంలో పెట్టుబడి పేరుతో తమ వద్ద నగదు తీసుకుని మోసం చేశారని, ఇంటి పన్ను జనరేట్ చేయడానికి లంచం అడుగుతున్నారని, నెలల తరబడి తిరుగుతున్నా రెవెన్యూ చిక్కులు తొలగడం లేదని పోలీసులు కేసులు సరిగా నమోదు చేయలేదని, వేదింపులకు గురిచేస్తున్నారని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలువురు వాపోయారు.

ఎస్‌సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ మేనల్లుడు నాగుపాము భిక్షాలరావు (డూండీ) వ్యాపారాల పేరుతో తమ వద్ద రూ.1.25 కోట్లు తీసుకుని మోసం చేశారని, తమ వద్ద తీసుకున్న నగదు చెల్లించాలని అడుగుతుంటే ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు పెడతామని బెదిరిస్తున్నారని పలువురు వాపోయారు. మచిలీపట్నం కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక (మీకోసం)లో కృష్ణాజిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీకి ఈ మేరకు ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేయాలని మచిలీపట్నం ఈడేపల్లి ప్రాంతానికి చెందిన ఎ.సుశీల, బి.నాగలక్ష్మి, ఎ,వెంకట లక్ష్మణరావు తదితరులు వినతిపత్రం అందించారు. చల్లపల్లి మండలం పొరిటిగడ్డ శ్రీ భ్రమరాంబ ఆలయానికి వసూలు చేసిన రూ.43 లక్షల చందాల్లో రూ.30 లక్షలకు మాత్రమే లెక్కలు చెబుతున్నారని, రూ.13 లక్షలు ఎవరి వద్ద ఉన్నాయనే వివరాలు అందజేయాలని ఆ గ్రామానికి చెందిన డి.సుబ్బారాయుడు అధికారులను కోరారు. ఇంటి పన్ను జనరేట్ చేయడానికి 29 వార్డు చింతగుంటపాలెం సచివాలయం సిబ్బంది రూ.15 వేలు లంచం అడిగారని, వాయిస్ రికార్డును నాళం విజ్ఞేష్ అనే వ్యక్తి 'మీకోసం' హాలులో జిల్లా అధికారులకు వినిపించారు. తనపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నారని అవనిగడ్డకు చెందిన తోట వెంకట శ్రీనివాసరావు వాపోయారు.

మృతికి కారకులపై కేసు నమోదు చేయాలి

మచిలీపట్నం రైలుపేట ప్రాంతంలోని ఇందిరమ్మ ఇళ్లల్లో నివసించే తన సోదరి అద్దంకి సుధారాణి మృతిపై తాము వ్యక్తం చేసిన అనుమానాలను పోలీసులు ఎఫ్‌ఐఆర్‌లో చేర్చలేదని, కేసును సరైన పద్ధతుల్లో విచారించి ఆమె మరణానికి కారణమైన వారిపై కేసు నమోదు చేయాలని బాపట్ల జిల్లా బట్టిపోలు మండలం పెదపుల్లేరుకు చెందిన సంధ్యారాణి అధికారులను కోరారు.

రెవెన్యూ సమస్యలు

గుడ్లవల్లేరు మండలం డోకిపర్రు సర్వేనంబర్ 39/3లోని తన భూమి 1.24 ఎకరాలకు పట్టాదారు పాసుపుస్తకం ఇవ్వడం లేదని, దీని కారణంగా బ్యాంకుల నుంచి రుణాలు తీసుకోలేకపోతున్నామని, కుమార్తె వివాహ ఖర్చులు సమకూర్చుకోవడం సమస్యగా మారిందని ఆ గ్రామానికి చెందిన భట్లపెనుమర్రు కిరణ్ వాపోయారు. 39 సెంట్లకు పట్టాదారు పాసుపుస్తకం కోసం ఆరునెలలుగా తిరుగుతున్నామని, సమస్య పరిష్కరించాలని కంకిపాడు మండలం గొడవర్రుకు చెందిన ఉప్పులపు చందన వినతిపత్రం అందించారు. రుద్రవరం పంచాయతీ శివారు ఆర్ గొల్లపాలెం సర్వే నంబర్ 85/3 సిలో తన పేరుతో ఉన్న 50 సెంట్ల భూమిని రెవెన్యూ అధికారులు ఆన్‌లైన్ నుంచి తొలగించారని, తిరిగి ఆన్‌లైన్ చేయకుండా ఇబ్బంది పెడుతున్నారని నారేపాలెం కృష్ణారావు వాపోయారు. గుడివాడ మండలం మల్లాయిపాలెం పంచాయతీలో 1.09 ఎకరాల తమ భూములను 22 ఏ నిషేధిత భూముల జాబితాలో చేర్చారని, ఆ జాబితా నుంచి భూములను తొలగించాలని తంటిపూడి కమలాకర్ కోరారు. గూడూరు మండలం కోకనారాయణరావుపేటలోని తమకు చెందిన 74.5 సెంట్ల భూమిని 22 ఏ జాబితా నుంచి తొలగించాలని మచిలీపట్నం మండలం సుల్తానగర్‌కు చెందిన జె.వెంకటేశ్వరరావు కోరారు. కంకిపాడు మండలం గొడవర్రు ఫిషర్‌మెన్ సొసైటీ 1265లో నూతన సభ్యుల నమోదుకు అవకాశం కల్పించాలని సొసైటీ బాధ్యులు వెంట్రప్రగడ మరియదాసు కోరారు.



ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న అధికారులు

అధికారులతో వాగ్వివాదం

సమస్యలు పరిష్కారం కాకపోవడంతో విసుగు చెందిన బాధితులు 'మీ కోసం' హాలులో అధికారులతో వాగ్వివాదానికి దిగారు. లోకాయుక్తలో తీర్పు ఇచ్చినా బంటుమిల్లి మండలంలో తన చెరువుపై ఆక్రమణలను తొలగించడం లేదని, ఎన్ని సార్లు తిరిగినా అధికారులు పట్టించుకోవడం లేదని హైదరాబాద్‌కు చెందిన సబ్బిశెట్టి పద్మావతి, ఆమె కుమారుడు వెంకట మదన్‌కుమార్ అధికారులతో వాగ్వివాదానికి దిగారు. వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ అధికారులకు సూచించారు.

కళావేదికపై సినీ సంగీతం

విజయవాడ : "సుమధుర గాన సుధాకర కె.వి. బ్రహ్మానందం కళా సంస్థ అధినేతలు జి. ఎన్.పూర్ణచంద్రిక, ప్రముఖ గాయకులు అంగడి శివప్రసాద్ ఆధ్వర్యంలో– సోమవారం రాత్రి స్థానిక గాంధీనగర్ కౌతా పూర్ణానందం కళావేదికపై సినీ సంగీత విభావరి జరిగింది. శారదా సాయి, పట్నాల మానస, కె.వి.బి. ఆనంద్, కొండేటి శ్రీదుర్గా నాగమణి తదితర ఔత్సాహిక గాయనీ గాయకులు ఆయా సినిమాల్లోని పాటలు పాడి ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నారు. 83వ జన్మదినం జరుపుకుంటున్న కె.వి బ్రహ్మానందంను, గాయకులనూ గోళ్ళ నారాయణరావు, బి.వి.వీరభద్రరావు, ప్రసూనా రామన్, చిట్టిబాబు, డేవిడ్ రాజు, వెన్నా వల్లభ రావు, బి. ఆంజనేయరాజు తదితరులు సన్మానించారు.



అంగన్వాడీ కేంద్రాలకు రేషన్ బియ్యం సరఫరా ?

- నాణ్యతలేని పౌష్టికాహారంతో పిల్లలు, బాలింతలు, గర్భిణులకు ఇక్కట్లు

ప్రజాశక్తి - వీరులపాడు : అంగన్వాడీ సెంటర్లకు రేషన్ బియ్యం సరఫరా చేస్తున్నట్లు పిల్లల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. రేషన్ డిపోల్లోని లావు బియ్యంతో అన్నం వండి పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లావు బియ్యం వంటి పెట్టడం వల్ల పిల్లలకు కడుపునొప్పి రావడంతోపాటు వాంతులు విరేచనాలు పలు అనారోగ్యాలకు గురవుతున్నారని విమర్శిస్తున్నారు. ఆరోగ్యకర వాతావరణంలో ఉండాల్సిన అంగన్వాడీ కేంద్రాలు పిల్లలకు అనారోగ్య కేంద్రాలుగా మారుతున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు నుండి ఆరేళ్ల వయసుగల పసిపిల్లలు అంగన్వాడీ సెంటర్లో ఆటపాటలతో ప్రాథమిక విద్యను అభ్యసిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో ఉంచి తల్లిదండ్రుల్లో ఎక్కువ మంది వ్యవసాయ పనులకు వెళుతుంటారు. కొందరు ఇతర గ్రామాలకు సైతం వెళ్లి పనులు చేసుకుంటారు. ఈ నేపథ్యంలో అంగన్వాడీ ఆయాలు, వర్కర్లు ఆ పసి పిల్లలకు పౌష్టికాహారం పెట్టడంతోపాటు ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు వారిని తమ సంరక్షణలోనే ఉంచుకుంటారు. పిల్లలకు కావాల్సిన అన్ని రకాల అవసరాలు తీర్చడంతోపాటు వారిని జాగ్రత్తగా చూసుకునే బాధ్యత తీసుకుంటారు. పిల్లలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తినా బాధ్యత తీసుకుంటారు. ఈ బాధ్యతలతోపాటు బాలింతలు, గర్భిణులు పౌష్టికాహారం అందించడంలో అంగన్వాడీ కేంద్రాలే బాధ్యతగా వ్యవహరిస్తున్నాయి. అలాంటి కేంద్రాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పాలు, కోడిగుడ్లు, బెల్లం, అటుకులు, ఖర్జూర, కందిపప్పు, బియ్యం, చెక్కి తదితరాలను ప్రభుత్వం కేటాయించిన కాంట్రాక్టర్ ద్వారా అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్నారు. ఒక్కో అంగన్వాడీ కేంద్రానికి నమోదైన విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఆయా కేంద్రాలకు వీటిని అందిస్తున్నారు. అయితే గుత్తేదారుల నుండి సకాలంలో అవి సరిగా రాకపోవడం, వచ్చినా నాణ్యత లేకపోవడం, తూకంలో తేడాలు ఉండడంతో పిల్లలకు, బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం సరిగా అందించలేకపోతున్నారు. నాణ్యతలేని సరుకులను తిరిగి కాంట్రాక్టర్లకు అంగన్వాడీ సిబ్బంది ఇచ్చే ప్రయత్నం చేస్తున్నా తీసుకోవడంలేదని ఆరోపణలు వస్తున్నాయి. దీంతో పిల్లలు, బాలింతలు, గర్భిణులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. కాంట్రాక్టర్లు అంగనవాడీ సెంటర్లకు సరఫరా చేస్తున్న సరుకులపై ప్రభుత్వం, అధికారులు పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేయడంలేదని విమర్శలు వస్తున్నాయి. వాటిని పరిశీలన చేయకుండా అంగన్వాడి కేంద్రాలకు అందిస్తున్న సరుకులు నాణ్యత లేకపోయినా ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లకుండా పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇటువంటి పరిస్థితి జిల్లావ్యాప్తంగా సమస్య నెలకొని ఉంది. జిల్లా ఉన్నతాధికారులు అంగన్వాడీ కేంద్రాలకు అందిస్తున్న సరుకులపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చిన్న పిల్లలు, బాలింతలు, గర్భిణులకు మేలు జరిగిలే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలి

బొమ్మిశెట్టి భాస్కరరావు, నరసరావుపాలెం గ్రామం

అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న బియ్యం, ఇతర సరుకులు నాణ్యతగా ఉండడంలేదు. దీంతో పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారు. లావు బియ్యం సరఫరా చేస్తున్నారు. సన్నబియ్యం సరఫరా చేయాలి.



నేటి నుండి అమరావతి బాలోత్సవం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఈనెల 9 నుండి 11వ తేదీ వరకు అమరావతి బాలోత్సవం జరుగుతుంది. విజయవాడ మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో మూడు రోజులపాటు జరిగే ఈ బాలోత్సవంలో కృష్ణా, ఎన్‌టిఆర్, ఏలూరు, గుంటూరు జిల్లాలోని 200 పాఠశాలల నుండి సుమారు 12 వేల మంది విద్యార్థినీ విద్యార్థులు భాగస్వాములు కానున్నారు. బాలోత్సవంలో భాగంగా పర్యావరణం పరిరక్షణ, మంచి గాలి కోసం, మంచి జీవితం కోసం అనే నినాదంతో 43 అకడమిక్, 17 కల్చర్ అంశాల్లో సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఉత్సవాలను ప్రారంభిస్తారు. పిడిఎఫ్ మాజీ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు, సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు తదితరులు పాల్గొంటారు.

మోదుమూడి గాత్ర కచేరీ అదరహో...



విజయవాడ : "స్వరఝరి" అధినేత, స్థానిక ప్రముఖ సంగీత విద్వాంసులు మోదుమూడి సుధాకర్ గాత్ర కచేరి ప్రేక్షకుల్ని తన్మయుల్ని చేసింది. సోమవారం రాత్రి స్థానిక గాంధీనగర్ వి.హెచ్.గ్రంథాలయంలో జరిగిన "బ్రహ్మశ్రీ" పారుపల్లి రామకష్ణయ్య పంతులు 142వ జయంతి మహోత్సవాల్లో సుధాకర్– సరస్వతి రాగంలో.. అన్నవరపు రామస్వామి వర్ణం– నీ చిత్తము నిర్మలము నిశ్చలమని– ధన్యాసి– త్యాగరాజన్వామి... మీనాక్షీ మే ముదం దేహి– పూర్వీ కళ్యాణి– దీక్షితార్... పరమాత్ముడు వెలిగే ముచ్చట– వాగధీశ్వరి – త్యాగరాజన్వామి... కరుణింపవే నను– రాగమాలిక – స్వీయ రచన– తదితర కీర్తనలకు వయొలిన్ పై దుర్గా భవాని, మదంగంౖ పై సద్గురు చరణ్ సహకారం ఎంతగానో నప్పింది. ప్రేక్షకులు పదే పదే కరతాళ ధ్వనులతో కచేరీని ఆనందించారు.

కార్య నిర్వాహక ఇంజనీరు కార్యాలయము

ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు సంక్షేమ మౌళిక సదుపాయ అభివృద్ధి సంస్థ, కృష్ణాజిల్లా, మచిలీపట్నం

ఆర్.సి. నెం.3/డి.బి/ఎ.పి.ఇ.డబ్ల్యు.ఐ.డి.సి./2025-26 **తేది.08.12.2025**

వేలంపాట నోటీసు

గుడివాడ మండలం ఎన్టీఆర్ కాలనీ గల వెనకబడిన తరగతి సంక్షేమ శాఖ బాలికల వసతి గృహము లోని (పాత భవనమును) ఉన్నది ఉన్నట్లుగా పడగొట్టి దానిలో మెటీరియల్స్ తీసికొనుపోవు నిమిత్తము బహిరంగ వేలం ది.16.12.2025 మధ్యహ్నం 12.00 గంటలకు గుడివాడ మండలం మరియు గ్రామంలో గల వెనకబడిన తరగతి సంక్షేమ శాఖ బాలికల వసతి గృహము అవరణములో దిగువ షరుతులతో నిర్వహించుటకు నిర్ధారించడమైనది.

వేలము షరతులు:

1. వేలం పాటలో పాల్గోనదలచినవారు ప్రతిపాటదారుడు రూ.3000/- ధరావత్తు సొమ్మును కార్య నిర్వాహక ఇంజనీరు, ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు సంక్షేమ మౌళిక సదుపాయ అభివృద్ధి సంస్థ, కృష్ణాజిల్లా, మచిలీపట్నం వారి పేరున డిడి రూపంలో తేది.16.12.2025 వ తేదిన ఉదయం 11.00 గం॥ లోవు చెల్లించి పాటలో పాల్గొనవలెను.
2. హెచ్చు పాటదారునకు కార్య నిర్వాహక ఇంజనీరు, ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు సంక్షేమ మౌళిక సదుపాయ అభివృద్ధి సంస్థ, కృష్ణాజిల్లా, మచిలీపట్నం వారి అమోదం పొందినపిదప మాత్రమే సదరు పాత భవనమును తొలగించుటకు అప్పగించబడును.
3. వేలంపాటను కార్య నిర్వాహక ఇంజనీరు, ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు సంక్షేమ మౌళిక సదుపాయ అభివృద్ధి సంస్థ, కృష్ణా జిల్లా, మచిలీపట్నం వారి అమోదం పొందిన తదుపరి ధరావత్తు సొమ్ముపోను మిగిలిన సొమ్ము మొత్తము కార్యనిర్వాహక ఇంజనీరు, ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు సంక్షేమ మౌళిక సదుపాయ అభివృద్ధి సంస్థ, కృష్ణాజిల్లా, మచిలీపట్నం వారి పేరున డిడి రూపంలో అదే రోజు 4.00 గం॥ లోపు చెల్లించిన తదుపరి పాత భవనమును తొలగించుటకు అనుమతించబడును. లేనిచో అతను చెల్లించిన ధరావత్తు సొమ్ము రూ.3000/- లు తిరిగి ఇవ్వబడదు.
4. వేలంపాట ఆమోదించిన పిదప 7 రోజులలో సదరు పాత భవనమును తొలగించివలెను. అట్లు తొలగించని యెడల అతని పాట రద్దు పరచబడును.
5. సదరు పాటను ఏకారణము చేతనైననూ నిలుపుదలచేయుటకు, లేక రద్దు పరచుటకు కార్యనిర్వాహక ఇంజనీరు, ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు సంక్షేమ మౌళిక సదుపాయ అభివృద్ధి సంస్థ, కృష్ణాజిల్లా, మచిలీపట్నం వారికి పూర్తి అధికారము కలదు.
6. ధరావత్తుసోమ్ము డిడి రూపంలో చెల్లించు పాటదారులు ఈ నోటీసు వెలువడిన తేది నుండి 16.12.2025 తేదిలోపల డిడి తీసుకొనవలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెం. 7013006189

కార్య నిర్వాహక ఇంజనీరు,
ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు సంక్షేమ మౌళిక సదుపాయ,
అభివృద్ధి సంస్థ, కృష్ణాజిల్లా, మచిలీపట్నం

పబ్లిక్ నోటీసు

నా క్లయింటున్నూ, కృష్ణాజిల్లా, ప్రస్తుతం ఎన్.టి.ఆర్. జిల్లా, మైలవరం గ్రామం, శివాజీ వీధి, డోరునెం.8-181 కాపురస్తులు నందికంటి వెంకట స్వామి గారి భార్య నందికంటి రాజేశ్వరి గారి సంజాయిషీ పొంది, యావన్మందికి తెలియచేయునది ఏమనగా :

నా క్లయింటు మైలవరం మండలం, మైలవరం గ్రామంలో గల ఆర్.యస్.నెం.166/1లో గల చ.గ.100 స్థలంలో ఉత్తరం వైపున చ.గ.50లు అందలి డోరునెం.8-181రు, అసెస్మెంట్ నెం.1850రు గల ఆర్.సి.సి డాబా ఇంటి భాగమును నా క్లయింటు ద్వితీయ కుమారుడు అయిన నందికంటి సంజయ గాంధీకి ది.23-01-2025వ తేదీన మైలవరం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా దస్తావేజు నెం.373/2025రుగా దఖలు దస్తావేజు ద్వారా చెంద చేసియున్నారు. దర్మిలా నా క్లయింటును ఆమె కుమారుడు అయిన నందికంటి సంజయ్ గాంధీ పట్టించుకొనకుండా, ఆమెకు కనీస సదుపాయములు కల్పించకుడా, ఇబ్బందులకు గురి చేయటం వలన శ్రీయుత తహశీల్దార్ - మైలవరం వారికి ది.21-07-2025వ తేదీన ఫిర్యాదు చేసియున్నారు. దానిపై నందికంటి సంజయ్ గాంధీని ది.08-10-2025వ తేదీన హాజరు కావలసినదిగా నోటీసును యిచ్చియున్నారు. అయినప్పటికి సదరు సంజయ్ గాంధీ శ్రీయుత మైలవరం మండలం తహశీల్దార్ వారి కార్యాలయమునకు హాజరు కానందున, మండల తహశీల్దార్ వారు శ్రీయుత సబ్‌కలెక్టరు వారికి ఆర్.సి.సి.631/2025రు గల ఎండార్సు చేసియున్నారు. సదరు పై తెలిపిన మైలవరం గ్రామంలో గల ఆర్.యస్. నెం.166/1లో గల చ.గ.100 స్థలంలో ఉత్తరం వైపున చ.గ.50లు అందలి డోరునెం.8-181రు, అసెస్మెంట్ నెం.1850రు గల ఆర్.సి.సి డాబా ఇంటి భాగమును సంబంధించి దఖలు దస్తావేజును రద్దు చేయుటకు నా క్లయింటు హక్కు కలిగివున్నారు. నా సంజయ్ గాంధీ గారికి గాని, ఇతరులకు గాని సదరు భూమిపై ఎటువంటి హక్కు లేదని, ది.23-01-2025వ తేదీన వ్రాయిబడిన దఖలు దస్తావేజు నెం.371/2025, రద్దు చేయుటకు మరియు సంబంధిత రిజిస్ట్రేషన్ శాఖవారికి తగు ఆదేశములు తెలుపుతూ తహశీల్దార్ వారు ఎండార్సు చేసియున్నారు. నా క్లయింటు యొక్క హక్కులను ఏ విధముగానూ భంగపరచజానలవని యిందుమూలముగా యావన్మందికి తెలియచేయడమైనది.

మడుపల్లి మధు శంకర్,
నూజివీడు — న్యాయవాది, నూజివీడు.
తేది.08-12-2025 — సెల్: 9441175909

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (भारत सरकार का उपक्रम / భారత ప్రభుత్వ రంగ సంస్థ)

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170),
విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం,
ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

డిమాండ్ నోటీసు

NOTICE UNDER SECTION 13(2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST

ఋణగ్రహీత/లు: 1. మెస్సర్స్ శ్రీ ఉషారాణి ట్రాన్స్‌పోర్ట్, ప్రొ: శ్రీమతి యర్రపోతు ఉషారాణి, 41-11-6, నాయుడు పేట, కృష్ణలంక, విజయవాడ-520013, ఆంధ్రప్రదేశ్. **2. శ్రీమతి యర్రపోతు ఉషారాణి,** 41-11-6, నాయుడు పేట, కృష్ణలంక, విజయవాడ-520013, ఆంధ్రప్రదేశ్. **హామీదారులు: శ్రీ యర్రపోతు సాయిరామ్,** డి.నెం. 41-11-6, నాయుడు పేట, డా. బాబురావు వీధి, కృష్ణలంక, విజయవాడ-520013, ఆంధ్రప్రదేశ్.

ఫెసిలిటీ రకం	మంజూరు మొత్తం (రూ.)	తేది. 30.08.2025 నాటికి బకాయి మొత్తం
CCGEN- 531305010071064	Rs. 70,00,000.00	Rs. 92,52,562.39
UGECL- 531306990000024	Rs. 08,00,000.00	Rs. 2,26,280.19

గౌరవనీయులైన సర్/మేడమ్,

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13 (2) తో కలిపి సెక్షన్ 13(3) క్రింద **ది. 09.09.2025**వ తేదీన అధీకృత అధికారి మీకు చెందిన లోన్ ఖాతా/ల లోని బకాయిలను తిరిగి చెల్లించమని మీరు చివరిగా తెలిపిన చిరునామాకు నోటీసును అందిచలేకపోయాము. కాబట్టి చెప్పబడిన డిమాండ్ నోటీసులోని విషయాలను ఈ వార్తా పత్రికలో ప్రచురిస్తున్నాము. మీరు పొందిన క్రెడిట్ సౌకర్యాలు / ఋణ సౌకర్యాలను **ది. 22.01.2024** న నిరర్ధక ఆస్తి **(NPA)** గా పరిగణిస్తున్నాము. మీరు ఋణాన్ని పొందినప్పుడు ఋణపత్రాలను అమలు చేసి బ్యాంక్‌కు అనుకూలంగా భద్రతా ఆస్తిని సృష్టించారు. క్రెడిట్ సౌకర్యాలు మరియు సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు ఈ క్రింద విధంగా ఉన్నాయి. క్రెడిట్ సౌకర్యాలు **ది.30.08.2025** నాటికి బకాయి మొత్తం **రూ. 94,78,842.58** (అక్షరాలా తొంభై నాలుగు లక్షల డెభ్భై ఎనిమిది వేల ఎనిమిది వందల నలభై రెండు రూపాయల యాభై ఎనిమిది పైసలు మాత్రమే).

దిగువ వివరించిన స్థిరాస్తి తనఖా:

ఆంధ్రప్రదేశ్, ఖమ్మం జిల్లా, అయ్యగారిపేట, సత్తుపల్లి మండలం, సత్తుపల్లి, ఆర్.ఎస్.నెం.106/5, డోర్.నెం.4-27లో 483.9968 చదరపు గజాల (వాస్తవంగా 478 చదరపు గజాలు) సెమీ అర్బన్ నివాస భూమి మరియు దానిపై నిర్మించిన ఆర్‌సిసి రూఫ్డ్ నివాస భవనం (గ్రౌండ్ ఫ్లోర్). శ్రీమతి ఉషారాణి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** రావుల లచ్చమ్మ గారు ఇతరులకు విక్రయించిన భూమి, **పడమర:** పంచాయతీ రోడ్డు, **దక్షిణం:** పువ్వాల రాజారావు గారి ఖాళీ స్థలం, **ఉత్తరం:** ఉమ్మడి హద్దు గోడ, రెడ్డి పంతులు గారి ఇల్లు మరియు స్థలం.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(2) ప్రకారం పైన పేర్కొన్న **రూ. 94,78,842.58** (అక్షరాలా తొంభై నాలుగు లక్షల డెభ్భై ఎనిమిది వేల ఎనిమిది వందల నలభై రెండు రూపాయల యాభై ఎనిమిది పైసలు మాత్రమే) మొత్తాన్ని భవిష్యత్తు వడ్డీ మరియు ఛార్జీలతో కలిపి ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించవలసి ఉంటుంది. మీరు దానిని పాటించడంలో విఫలమైతే, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద ఉన్న అన్ని లేదా ఏవైనా హక్కులను వినియోగించుకోవడానికి సెక్యూర్డ్ క్రెడిటార్ అయినటువంటి మేము అర్హులము. చట్టంలోని సెక్షన్ 13 (13) ప్రకారం, నోటీసు అందిన తేదీ నుండి మీరు పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు బ్యాంక్ ముందస్తు అనుమతి లేకుండా బదిలీ చేయకూడదు. సెక్యూర్డ్ ఆస్తులను అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) లోని నిబంధనలను దయచేసి గమనించగలరు.

గమనిక: 06.12.2024 తేదీన సెక్షన్ 13(2) క్రింద SARFAESI Act 2002 ప్రకారం జారీ చేయబడిన మునుపటి డిమాండ్ నోటీసు రద్దు చేయబడినది.

తేది: 09.09.2025 — **అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

Goverment Of India

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ విశాఖపట్నం

గ్రౌండ్ & 1వ అంతస్తు, 31-31-21, సాయిబాబా వీధి, నారాయణ భవన్, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020.

కేసు నెం. ఓ.ఏ. 1013/2025

డెట్ రికవరీ ట్రిబ్యునల్ (విధానం) నియమాలు, 1993లోని రూల్ 5, సబ్-రూల్ (2ఎ)తో కలిపి, చట్టంలోని సెక్షన్ 19, సబ్-సెక్షన్ (4) క్రింద సమన్లు.

మధ్యన

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ, కృష్ణా జిల్లా-520003, చీఫ్ మేనేజర్ ద్వారా ప్రాతినిధ్యం వహించబడుతోంది ...అప్లికెంట్ బ్యాంక్

మరియు:

1. శ్రీ కొప్పనాతి వెంకటేశ్వర రావు, తండ్రి: నాంచారయ్య, ఫ్లాట్ నెం. ఎస్-1, 2వ అంతస్తు, 9-223, వెంకట సాయి నిలయం, డి. నెం. 12-4 దగ్గర, రావి ప్రసాద్ వీధి, సుబ్బయ్య కాలనీ, తాడిగడప రోడ్డు, యనమలకుదురు, విజయవాడ-520004.
2. కుమారి విశ్వనాథపల్లి అనిత, ఫ్లాట్ నెం. ఎస్-1, 2వ అంతస్తు, 9-223, వెంకట సాయి నిలయం, డి.నెం. 12-4 దగ్గర, రావి ప్రసాద్ వీధి, సుబ్బయ్య కాలనీ, తాడిగడప రోడ్డు, యనమలకుదురు, విజయవాడ-520004.
3. శ్రీ వీర వెంకటేశ్వర రావు, తండ్రి: కమల నాదం, డి.నెం. 8-31/ఎ, ఇందిరా నగర్-2, యనమలకుదురు, పెనమలూరు, విజయవాడ-520007. **.............డిఫెండెంట్లు**

వార్తాపత్రిక ప్రకటన
డి1 కు వార్తాపత్రిక ప్రకటన ద్వారా సమన్లు

1. శ్రీ కొప్పనాతి వెంకటేశ్వర రావు, తండ్రి: నాంచారయ్య, ఫ్లాట్ నెం. ఎస్-1, 2వ అంతస్తు, 9-223, వెంకట సాయి నిలయం, డి. నెం. 12-4 దగ్గర, రావి ప్రసాద్ వీధి, సుబ్బయ్య కాలనీ, తాడిగడప రోడ్డు, యనమలకుదురు, విజయవాడ-520004.
2. కుమారి విశ్వనాథపల్లి అనిత, ఫ్లాట్ నెం. ఎస్-1, 2వ అంతస్తు, 9-223, వెంకట సాయి నిలయం, డి.నెం. 12-4 దగ్గర, రావి ప్రసాద్ వీధి, సుబ్బయ్య కాలనీ, తాడిగడప రోడ్డు, యనమలకుదురు, విజయవాడ-520004.
3. శ్రీ వీర వెంకటేశ్వర రావు, తండ్రి: కమల నాదం, డి.నెం. 8-31/ఎ, ఇందిరా నగర్-2, యనమలకుదురు, పెనమలూరు, విజయవాడ-520007.

ది. 05.12.2025న ఓ.ఏ. 1013 / 2025 ను గౌరవనీయులైన ప్రిసైడింగ్ ఆఫీసర్/రిజిస్ట్రార్ ముందు విచారణకు జాబితా చేయబడింది.

అనగా, ఈ గౌరవనీయ ట్రిబ్యునల్ చట్టంలోని సెక్షన్ 19(4) క్రింద, **రూ. 21,48,062/-** బకాయిల రికవరీ కోసం మీపై దాఖలు చేసిన దరఖాస్తు (దరఖాస్తుతో పాటు డాక్యుమెంట్స్ కాపీలు మొదలైనవి జతచేయబడ్డాయి)పై సమన్లు/నోటీసు జారీ చేయడానికి సంతోషించింది. చట్టంలోని సెక్షన్ 19, సబ్-సెక్షన్ (4) ప్రకారం, మీకు, డిఫెండెంట్లకు ఈ క్రింది విధంగా ఆదేశాలు జారీ చేయబడ్డాయి:

(1) సమన్లు అందిన ముప్పై రోజులలోగా, కోరిన ఉపశమనాన్ని ఎందుకు మంజూరు చేయకూడదో కారణం చూపబడింది.
(2) అసలు దరఖాస్తులోని క్రమ సంఖ్య 3ఎ క్రింద అప్లికెంట్ పేర్కొన్న ఆస్తులు మరియు ఆస్తి వివరాలు కాకుండా ఇతర ఆస్తులు లేదా ఆస్తుల వివరాలను తెలియజేయబడింది.
(3) ఆస్తుల జప్తు కోసం దరఖాస్తు విచారణ మరియు పరిష్కారం పెండింగ్‌లో ఉన్నందున, మీరు సురక్షిత ఆస్తులు లేదా అసలు దరఖాస్తులోని క్రమ సంఖ్య 3ఎ క్రింద వెల్లడించిన ఇతర ఆస్తులు మరియు ఆస్తులను విక్రయించడం లేదా బదిలీ చేయడం నిరోధించబడింది.
(4) మీరు ట్రిబ్యునల్ యొక్క ముందస్తు అనుమతి లేకుండా, మీ సాధారణ వ్యాపార కార్యకలాపాల మినహా, భద్రతా వడ్డీ సృష్టించబడిన ఏదైనా ఆస్తులను మరియు/లేదా అసలు దరఖాస్తులోని క్రమ సంఖ్య 3ఎ క్రింద పేర్కొన్న లేదా వెల్లడించిన ఇతర ఆస్తులను మరియు ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతర మార్గాల ద్వారా బదిలీ చేయకూడదు.
(5) మీరు సాధారణ వ్యాపార కార్యకలాపాల సమయంలో సెక్యూర్డ్ ఆస్తులు లేదా ఇతర ఆస్తులు మరియు ఆస్తుల అమ్మకం ద్వారా వచ్చిన అమ్మకం ఆదాయాలను లెక్క చూపడానికి మరియు అటువంటి ఆస్తులపై భద్రతా వడ్డీని కలిగి ఉన్న బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలలో నిర్వహించబడే ఖాతాలో అటువంటి అమ్మకం ఆదాయాలను జమ చేయడానికి బాధ్యులు అవుతారు.

మీరు వ్రాతపూర్వక స్టేట్‌మెంట్‌ను దాని కాపీలను అప్లికెంట్‌కు అందజేయాలని మరియు **ది. 05.12.2025న ఉదయం 10:30** గంటలకు రిజిస్ట్రార్ ముందు హాజరు కావాలని కూడా ఆదేశించబడింది. అలా చేయడంలో విఫలమైతే, మీ గైర్హాజరులో దరఖాస్తు విచారించబడి మరియు నిర్ణయించబడుతుంది.

నా చేతుల మీదగా మరియు ఈ ట్రిబ్యునల్ యొక్క ముద్రతో ది.27.11.2025 తేదీన ఇవ్వబడింది.

అధీకృత అధికారి సంతకం
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం.

Goverment Of India

ఆఫీస్ ఆఫ్ ది రికవరీ ఆఫీసర్-1

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్

(ఆర్థిక సేవల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం)
31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, దాబా గార్డెన్స్, విశాఖపట్నం-530020.

డిమాండ్ నోటీస్

ఋణాల వసూలు మరియు దివాలా చట్టం, 1993 లోని సెక్షన్లు 25 నుండి 28 మరియు ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 2 ప్రకారం నోటీసు

ఆర్‌సి/1143/2019 **01.11.2025**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అయోధ్య నగర్ బ్రాంచి, విజయవాడ, కృష్ణాజిల్లా.
వర్సెస్
మెస్సర్స్ ఆదిత్య ఎంటర్‌ప్రైజెస్ & ఇతరులు

(సిడి-1) మెస్సర్స్ ఆదిత్య ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రయిటర్ శ్రీ. కొల్లిపర వెంకట రత్నం ద్వారా ప్రాతినిధ్యం వహిస్తున్నారు, డి.నెం. 32-2-18, మూర్తి వీధి, అరండల్‌పేట, విజయవాడ, కృష్ణా జిల్లా-520002.
(సిడి-2) శ్రీ. కొల్లిపర వెంకట రత్నం, తండ్రి: శ్రీ రాఘవేంద్ర రావు, డి.నెం. 32-2-18, మూర్తి వీధి, అరండల్‌పేట, విజయవాడ, కృష్ణాజిల్లా-520002.

1. ఓఏ/162/2018 లోని డెట్ రికవరీ ట్రిబ్యునల్ విశాఖపట్నం ప్రిసైడింగ్ ఆఫీసర్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఇచ్చిన రికవరీ సర్టిఫికేట్ ప్రకారం, మీకు వ్యతిరేకంగా (సంయుక్తంగా మరియు విడిగా/పూర్తిగా/పరిమితంగా) **రూ. 23,42,332.82** పైసలు (అక్షరాలా ఇరవై మూడు లక్షల నలభై రెండు వేల మూడు వందల ముప్పై రెండు రూపాయల మరియు ఎనభై రెండు పైసలు మాత్రమే) మరియు అదనంగా దరఖాస్తు తేదీ, అంటే **17.01.2018** నుండి వసూలు/చెల్లింపు తేదీ వరకు నెలవారి విరామాలతో చక్రవడ్డీ పద్ధతిలో సంవత్సరానికి **13.50%** చొప్పున పెండెంటలైట్ (పెండింగ్‌లో ఉన్న) మరియు భవిష్యత్తు వడ్డీ మరియు ఖర్చులు చెల్లించవలసి ఉంది అని దీని ద్వారా తెలియజేయడమైనది.
2. ఈ నోటీసు అందిన 15 రోజుల్లోగా మీరు పై మొత్తాన్ని చెల్లించాలని దీని ద్వారా ఆదేశించడమైనది, లేనిపక్షంలో, బ్యాంక్‌లు మరియు ఆర్థిక సంస్థలకు చెల్లించవలసిన ఋణాల వసూలు చట్టం, 1993 మరియు దాని కింద ఉన్న నిబంధనల ప్రకారం వసూలు చేయడం జరుగుతుంది.
3. తదుపరి విచారణ తేదీ లోగా లేదా అంతకు ముందుగా మీ ఆస్తుల వివరాలను అఫిడవిట్ రూపంలో ప్రకటించాలని దీని ద్వారా మీకు ఆదేశించడమైనది.
4. పై మొత్తానికి అదనంగా, మీరు కింది వాటిని చెల్లించడానికి బాధ్యులు అవుతారు:
(ఎ) ఈ నోటీసు అందిన వెంటనే ప్రారంభమయ్యే అమలు ప్రక్రియల కాలానికి చెల్లించవలసిన వడ్డీ.
(బి) ఈ నోటీసు మరియు సర్టిఫికేట్ మొత్తాన్ని వసూలు చేయడానికి జరగబోయే ఇతర ప్రక్రియల సేవకు సంబంధించిన అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలు.
5. ఆదాయపు పన్ను చట్టం, 1961 యొక్క రెండవ షెడ్యూల్‌లోని రూల్ 16 వైపు దృష్టి మళ్ళించడమైనది, అది కింద పునరుత్పత్తి చేయబడింది:
16(1) రూల్ 2 కింద ఒక డిఫాల్టర్‌కు నోటీసు జారీ చేయబడినప్పుడు, డిఫాల్టర్ లేదా అతని ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించే వ్యక్తి, రికవరీ ఆఫీసర్ అనుమతి లేకుండా, తనకు చెందిన ఏ ఆస్తిని తనఖా పెట్టడానికి, ఛార్జ్ చేయడానికి, లీజుకు ఇవ్వడానికి లేదా మరే ఇతర విధంగా వ్యవహరించడానికి అర్హులు కారు, మరియు డబ్బు చెల్లింపు కోసం డిక్రీ అమలులో అలాంటి ఆస్తికి వ్యతిరేకంగా ఏ సివిల్ కోర్టు కూడా ఎటువంటి ప్రక్రియను జారీ చేయకూడదు.
16(2) ఈ షెడ్యూల్ కింద అటాచ్‌మెంట్ (జప్తు) చేసినట్లయితే, జప్తు చేయబడిన ఆస్తిని లేదా అందులోని ఏదైనా ఆసక్తిని ప్రైవేట్‌గా బదిలీ చేయడం లేదా అప్పగించడం మరియు అలాంటి అటాచ్‌మెంట్‌కు విరుద్ధంగా డిఫాల్టర్‌కు ఏదైనా అప్పు, డివిడెండ్ లేదా ఇతర డబ్బు చెల్లించడం, అటాచ్‌మెంట్ కింద అమలు చేయదగిన అన్ని క్లెయిమ్‌లకు వ్యతిరేకంగా చెల్లదు.

(నా చేతుల మీదగా మరియు ఈ ట్రిబ్యునల్ విశాఖపట్నం యొక్క ముద్రతో ది.01.11.2025 తేదీన ఇవ్వబడింది).

అధీకృత అధికారి సంతకం
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం.

Goverment Of India

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ విశాఖపట్నం

గ్రౌండ్ & 1వ అంతస్తు, 31-31-21, సాయిబాబా వీధి, నారాయణ భవన్, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-520003.

కేసు నెం. ఓ.ఏ. 1011/2025

డెట్ రికవరీ ట్రిబ్యునల్ (విధానం) నియమాలు, 1993లోని రూల్ 5, సబ్-రూల్ (2ఎ)తో కలిపి, చట్టంలోని సెక్షన్ 19, సబ్-సెక్షన్ (4) క్రింద సమన్లు.

మధ్యన

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ, కృష్ణా జిల్లా-520003, చీఫ్ మేనేజర్ ద్వారా ప్రాతినిధ్యం వహించబడుతోంది ...అప్లికెంట్ బ్యాంక్

మరియు:

1. శ్రీ మైలవరపు రవి కిషోర్, తండ్రి: కృష్ణ మూర్తి, ఫ్లాట్ నెం. 204, కాకతీయ టవర్స్, ఆర్.ఎస్. నెం. 657/3, డి.నెం. 6-123 దగ్గర, రైతుపేట, నందిగామ, కృష్ణాజిల్లా.
2. శ్రీమతి మైలవరపు నాగ తులసి, ఫ్లాట్ నెం. 204, కాకతీయ టవర్స్, ఆర్.ఎస్.నెం. 657/3, డి. నెం. 6-123 దగ్గర, రైతుపేట, నందిగామ, కృష్ణాజిల్లా. **.............డిఫెండెంట్లు**

వార్తాపత్రిక ప్రకటన
డి1 మరియు డి2లకు వార్తాపత్రిక ప్రకటన ద్వారా సమన్లు

1. శ్రీ మైలవరపు రవి కిషోర్, తండ్రి: కృష్ణ మూర్తి, ఫ్లాట్ నెం. 204, కాకతీయ టవర్స్, ఆర్.ఎస్. నెం. 657/3, డి.నెం. 6-123 దగ్గర, రైతుపేట, నందిగామ, కృష్ణాజిల్లా.
2. శ్రీమతి మైలవరపు నాగ తులసి, ఫ్లాట్ నెం. 204, కాకతీయ టవర్స్, ఆర్.ఎస్.నెం. 657/3, డి. నెం. 6-123 దగ్గర, రైతుపేట, నందిగామ, కృష్ణాజిల్లా.

ది. 05.12.2025న ఓ.ఏ. 1011 / 2025 ను గౌరవనీయులైన ప్రిసైడింగ్ ఆఫీసర్/రిజిస్ట్రార్ ముందు విచారణకు జాబితా చేయబడింది.

అనగా, ఈ గౌరవనీయ ట్రిబ్యునల్ చట్టంలోని సెక్షన్ 19(4) క్రింద, **రూ. 21,65,566/-** బకాయిల రికవరీ కోసం మీపై దాఖలు చేసిన దరఖాస్తు (దరఖాస్తుతో పాటు డాక్యుమెంట్స్ కాపీలు మొదలైనవి జత చేయబడ్డాయి)పై సమన్లు/నోటీసు జారీ చేయడానికి సంతోషించింది. చట్టంలోని సెక్షన్ 19, సబ్-సెక్షన్ (4) ప్రకారం, మీకు, డిఫెండెంట్లకు ఈ క్రింది విధంగా ఆదేశాలు జారీ చేయబడ్డాయి:

(1) సమన్లు అందిన ముప్పై రోజులలోగా, కోరిన ఉపశమనాన్ని ఎందుకు మంజూరు చేయకూడదో కారణం చూపబడింది.
(2) అసలు దరఖాస్తులోని క్రమ సంఖ్య 3ఎ క్రింద అప్లికెంట్ పేర్కొన్న ఆస్తులు మరియు ఆస్తి వివరాలు కాకుండా ఇతర ఆస్తులు లేదా ఆస్తుల వివరాలను తెలియజేయబడింది.
(3) ఆస్తుల జప్తు కోసం దరఖాస్తు విచారణ మరియు పరిష్కారం పెండింగ్‌లో ఉన్నందున, మీరు సురక్షిత ఆస్తులు లేదా అసలు దరఖాస్తులోని క్రమ సంఖ్య 3ఎ క్రింద వెల్లడించిన ఇతర ఆస్తులు మరియు ఆస్తులను విక్రయించడం లేదా బదిలీ చేయడం నిరోధించబడింది.
(4) మీరు ట్రిబ్యునల్ యొక్క ముందస్తు అనుమతి లేకుండా, మీ సాధారణ వ్యాపార కార్యకలాపాల మినహా, భద్రతా వడ్డీ సృష్టించబడిన ఏదైనా ఆస్తులను మరియు/లేదా అసలు దరఖాస్తులోని క్రమ సంఖ్య 3ఎ క్రింద పేర్కొన్న లేదా వెల్లడించిన ఇతర ఆస్తులను మరియు ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతర మార్గాల ద్వారా బదిలీ చేయకూడదు.
(5) మీరు సాధారణ వ్యాపార కార్యకలాపాల సమయంలో సెక్యూర్డ్ ఆస్తులు లేదా ఇతర ఆస్తులు మరియు ఆస్తుల అమ్మకం ద్వారా వచ్చిన అమ్మకం ఆదాయాలను లెక్క చూపడానికి మరియు అటువంటి ఆస్తులపై భద్రతా వడ్డీని కలిగి ఉన్న బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలలో నిర్వహించబడే ఖాతాలో అటువంటి అమ్మకం ఆదాయాలను జమ చేయడానికి బాధ్యులు అవుతారు.

మీరు వ్రాతపూర్వక స్టేట్‌మెంట్‌ను దాని కాపీలను అప్లికెంట్‌కు అందజేయాలని మరియు **ది. 05.12.2025న ఉదయం 10:30** గంటలకు రిజిస్ట్రార్ ముందు హాజరు కావాలని కూడా ఆదేశించబడింది. అలా చేయడంలో విఫలమైతే, మీ గైర్హాజరులో దరఖాస్తు విచారించబడి మరియు నిర్ణయించబడుతుంది.

నా చేతుల మీదగా మరియు ఈ ట్రిబ్యునల్ యొక్క ముద్రతో ది.29.11.2025 తేదీన ఇవ్వబడింది.

అధీకృత అధికారి సంతకం
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం.



విత్తన బిల్లును ఉపసంహరించుకోవాలని నిరసన

ప్రజాశక్తి-బంటుమిల్లి : కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విత్తన బిల్లు-2025, విద్యుత్ సవరణ బిల్లు-2025 ను ఖండిస్తూ రైతుసంఘం ఆధ్వర్యంలో బంటుమిల్లి మండల రైతుసంఘం కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్ ఆధ్యక్షన స్థానిక అంబేద్కర్ సెంటర్లో ధర్నాను సోమవారం నిర్వమించారు. రైతుసంఘం కష్ణాజిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ బిల్లు వలన రైతాంగానికి ,కౌలు రైతులకు అన్యాయం, ద్రోహం జరుగుతుందన్నారు. ఇది కేవలం కార్పొరేట్లకు , ప్రైవేటు వాళ్లకు అనుకూలంగా ఉండే బిల్లు మాత్రమే నన్నారు. ఈ బిల్లులను కేంద్రప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు మాజేటి శివ శ్రీనివాసరావు, వెంట్రపాటి శ్యాంబాబు, బొడ్డు నాగరాజు, ప్రత్తి ప్రసాద్, బత్తుల నరసింహారావు ,రాయపు రెడ్డి సురేష్ ,పొదిలి వెంకన్న, పాల్గొన్నారు

టిడ్కో గృహాల్లో వసతులు కల్పించాలని నిరసన

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రుద్రవరంలోని టీడ్కో ఎ5 బ్లాకులో నివాసముంటున్న కుటుంబాలకు వెంటనే మంచినీటి సౌకర్యం, నివాస యోగ్యమైన మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం మచిలీపట్నం నగర కార్యదర్శి బూర. సుబ్రహ్మాణ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వసతులు కల్పించాలని కలక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ మచిలీపట్నం రుద్రవరంలోని గృహ లబ్ధిదారులకు ఈ ప్రభుత్వం గత ఆరు నెలల క్రితం గహాల మంజూరు పత్రాలు, ప్లాట్లతాళాలు అందించారుగానీ మంచినీటి సౌకర్యంగాని, వాడుక నీరు గాని ఏర్పాటు చేయని పరిస్థితి నెలకొందన్నారు. కొన్ని గహాలలో కరెంటు మీటర్లు ఫిటింగ్ చేయని పరిస్థితి ఉందన్నారు. అదే సందర్భంలో నెల,నెల లబ్ధిదారులు బ్యాంకు కిస్తీలు కట్టలేక ,అద్దె ఇళ్లల్లో ఉంటున్న లబ్దారులకు అనేక ఇబ్బందులు పడుతు న్నారన్నారు.


ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులు

అనంతరం జిల్లా కలెక్టర్ డికె బాలాజీకి వినతి పత్రం అందజేశారు. నాయకులు కొడాలి శర్మ, సిహెచ్ జయ రావు, కొడాలి సుజాత, మహిళా సంఘం పట్టణ అధ్యక్షులు సిహెచ్ విజయలక్ష్మి బూరభవాని, గహ లబ్ధిదారులు వెంకటేశ్వరమ్మ, నాంచా రమ్మ, శాంత కుమారి, వడ్డీ నరసింహారావు పి హరికష్ణ కుమారి ఎండి సుభాని తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి సాయం

ప్రజాశక్తి-అవనిగడ్డ : చల్లపల్లి మండలం లక్ష్మీపురం గ్రామపంచాయతీ పరిధిలోని రామానగరంలో కుమ్మర్ల బజారుకు చెందిన యారారపు లక్ష్మీ తిరుపతమ్మ - వీరాంజనేయులు కుటుంబం నివసించే పూరిల్లు ఇటీవల అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోవడంతో బాధితులకు ఎమ్మెల్యే మండలి పెద్ద ప్రసాద్ సహాయం అందజేశారు. సోమవారం బాధితులు అవనిగడ్డలోని ఎమ్మెల్యేను కలసి ప్రభుత్వం ద్వారా గహం మంజూరు చేయించాలని అర్జీ సమర్పించారు. బాధితుల ఆవేదన విన్న ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బాధితులకు రూ 5 వేలు ఆర్థిక సాయంతో పాటు దుప్పట్లు, నూతన వస్త్రాలు అందజేశారు.

విద్యుదాఘాతంతో ఎలక్ట్రీషియన్ మృతి

ప్రజాశక్తి-పామర్రు : మండల పరిధి బల్లిపర్రు గ్రామంలో విద్యుత్ షాక్‌తో విజయ్ బాబు(51) అనే ఎలక్ట్రీషియన్ మృతిచెందాడు. ఓ ఇంటి వద్ద వైరింగ్ పని నిమిత్తం సమీపంలోని విద్యుత్ స్తంభం పైకి ఎక్కి పని చేస్తుండగా ప్రమాదం జరిగి కింద పడిపోయాడు. ఈ ఘటనలో విజయ్ బాబు మృతిచెందాడు. పక్కనే ఉన్న స్వగ్రామం చెన్నువానిపురంలో విషాదఛాయలు అలుముకున్నయి. విజయ్ గతంలో కొంతకాలం పామర్రు పంచాయతీలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేశారు. మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం గుడివాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు పామర్రు ఎస్సై వి.రాజేంద్రప్రసాద్ తెలిపారు.



స్క్రబ్ టైఫస్ బాధితులకు పరామర్శ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రామంలో ఇద్దరికి స్క్రబ్ టైఫస్ వ్యాధి నిర్ధారణ బాధితులను ఎంపీడీవో మహమ్మద్ ఇమ్రాన్, వైద్య అధికారిని డాక్టర్ యశస్విని సోమవారం పరామర్శించారు. బాధితుల గృహాల చుట్టుపక్కల వ్యాధి ఇతరులకు వ్యాపించకుండా ఉండేందుకు దోమల నివారణకు ఎబెట్ రావణాన్ని పిచికారి చేయించారు. ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఏ విధమైన అనుమానాస్పద లక్షణాలు పీహెచ్సీని సంప్రదించాలని కోరారు. గ్రామ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు శివాలయం రోడ్డులో ఇటీవల విద్యుదాఘాతానికి గురై తీవ్రంగా గాయపడి మృతిచెందిన యువకుడితోపాటు ప్రమాదంలో వైద్యశాల్లో చికిత్స పొందుతున్న మరో ముగ్గురు యువకుల కుటుంబాలకు అఖిల భారత యాదవ మహాసంఘం నాయకులు ఒక్కొక్కరికి రూ. 1,05,000 చొప్పున యాదవ మహాసభ రాష్ట్ర నాయకుడు బొడ్డు రమేశ్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం సోమవారం అందజేశారు. ఇటీవల శివాలయం రోడ్డులో ఓ భవనం వద్ద కట్టిన ఫ్లెక్సీ దించుతూ ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై నలుగురు యువకులు తీవ్రంగా గాయపడి వైద్యశాలల్లో చికిత్స పొందుతూ వారిలో ఒకరైన జొన్నలగడ్డ పద్వీనాథ్ చికిత్సపొందుతూ కొద్దిరోజుల క్రితం మతి చెందాడు. బాధితు ల కుటుంబాలకు ఆర్థిక సాయం చేయాలన్న ఉద్దేశంతో సంఘం నాయకులు, సభ్యుల సహకారంతో నలుగురికి రూ.4,20,000 అందజేసామని యాదవ మహాసభ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పెద్దిబో యిన శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి వీర్ల నాని, రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ గొరిపర్తి శ్రీనివాసరావు, నున్న మా జీ సర్పంచ్, విజయవా డరూరల్ మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు జీతం శ్రీనివా సరావు పాల్గొని సహాయం అందజేశారు.



శ్రీ కళావేదిక ప్రథమ వార్షికోత్సవం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: శ్రీ కళావేదిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కళా సంస్థ ప్రథమ వార్షికోత్సవం పట్టణంలోని శ్రీమహాలక్ష్మి అమ్మవారి వెండి దేవాలయ సన్నిధిలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అన్ని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు 'సమాజంపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహించారు. అనంతరం కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వడ్డేపల్లి శ్రీనివాస్, వెండి దేవాలయం చైర్మన్ అత్తులూరి వెంకటేశ్వర్లు, ఓరుగంటి శేషాచల వెంకటేశ్వర్లు, 13వ వార్డు కౌన్సిలర్ కాటగాని నరసింహారావు, జెడ్పి హై స్కూల్ హెడ్మాస్టర్ పారేపల్లి వెంకట నాగేశ్వరరావు, కొనకంచి శంకర్రావు, అల్లి రవిచంద్, గొల్లపూడి ముక్తేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ధరల నియంత్రణపై సమావేశం

ప్రజాశక్తి-విజయవాడ: జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ధరల నియంత్రణ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కూరగాయలు, నిత్యవసర వస్తువుల ధరలను సమీక్షించారు. సదరు సమావేశంలో గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం ధరలు నియంత్రణలో ఉన్నాయని.. కూరగాయల దిగుమతులు ఎక్కువగా ఉన్నందు వల్ల రానున్న కాలంలో కూడా కూరగాయలకు ఎటువంటి కొరత ఉండదని తెలియజేశారు. ఈ సమావేశంలో డీఎస్వో ఎ.పాపారావు, మార్కెటింగ్ ఏడీ, అగ్రికల్చర్ ఏడీ, రైస్ మిల్లర్స్ ప్రెసిడెంట్, జిల్లా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్, దాల్స్, ఆయిల్స్ హెూల్‌సేల్, రిటైలర్స్ ఇతర సభ్యులు హాజరయ్యారు.

రైటప్: లారీ కింద పడి ప్రాణాపాయస్థితిలో ఉన్న వ్యక్తి

బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తికి జైలు

ప్రజాశక్తి-విజయవాడ: బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించిన నిందితుడికి పోక్సో కోర్టు జడ్జి వేల్పుల భవానీ ఐదు సంవత్సరాల జైలు శిక్ష, రూ.పది వేలు జరిమానా విధిస్తూ సోమవారం తీర్పునిచ్చారు. సత్యనారాయణపురం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ పరిధిలోని బావాజీపేటలో బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించిన రాకేష్‌పై పోలీసులు పోక్సో కేసుగా నమోదు చేసి విచారణ చేపట్టారు. విచారణ అనంతరం నిందితుడిపై నేరం రుజువు కావడంతో సోమవారం కోర్టు తీర్పునిచ్చింది.

పారా బ్యాడ్మింటన్ విజేత అప్పారావుకు అభినందన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కేతనకొండ గ్రేస్ మినిస్ట్రీస్ చర్చికి చెందిన పారా బాడ్మింటన్ క్రీడాకారుడు మైలపల్లి అప్పారావుని కలెక్టర్ లక్ష్మీశా అభినందించారు. గుంటూరులో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పారా స్టేట్ లెవల్ బ్యాడ్మింటన్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన అప్పారావుని కలెక్టర్ అభినందించారు. ఈ పోటీల్లో అప్పారావు సింగిల్స్ ఎస్ఎల్ 3 కేటగిరీలో స్వర్ణ పతాకాన్ని, డబుల్స్‌లో సిల్వర్ పతాకాన్ని సాధించారు. 2026 జనవరి 13 నుండి 18 వరకు ఈజిప్ట్‌లో జరగబోయే అంతర్జాతీయ పారా బాడ్మింటన్ పోటీలకు వెళుతున్నట్టు తెలుసుకున్న కలెక్టర్, అంతర్జాతీయ పోటీలకు అవసరమయ్యే ప్రతి సహాయాన్ని తాము అందిస్తామని, పారా క్రీడాకారులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ మొగులూరు ఎలీషా, మోసెస్ పాల్గొన్నారు.



సహకార ఉద్యోగుల ఆందోళన

ప్రజాశక్తి-మైలవరం: దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మైలవరం బ్రాంచ్ ఎదుట సహకార సంఘ ఉద్యోగులు సోమవారం ఆందోళనకు దిగారు. ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి పట్టణ పురవీధులలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక బోసు బొమ్మ సెంటర్లో ఉద్యోగులంతా మానవహారంగా ఏర్పడి తమ సమస్యలను పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అక్కడినుండి స్థానిక కేడీసీసీ బ్యాంకు బ్రాంచ్ వద్దకు చేరుకొని బ్రాంచ్ ఎదుట బైఠాయించి సమస్యలను పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. సహకార సంఘ ఉద్యోగుల ఆందోళన కారణంగా మండలంలోని అన్ని సహకార సంఘాలలో రోజువారి కార్యక్రమాలు పూర్తిగా స్తంభించిపోయాయి. దీంతో రైతులు ఇబ్బందులను


జగ్గయ్యపేటలో...

ఎదుర్కొన్నారు. న్యాయమైన తమ సమస్యలను పరిష్కరించే వరకు సహకార సంఘ ఉద్యోగుల రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు ప్రకారం దశల వారి ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామని మైలవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యదర్శి షేక్ ఫరీద్ స్పష్టం చేశారు. **తిరువూరు:** తిరువూరులోని కెడిసిసి బ్యాంక్ బ్రాంచ్ ముందు సోమవారం ధర్నా చేశారు. జీవో 36ను వెంటనే అమలు చేయాలని, వేతన సవరణ తక్షణమే చేపట్టాలని, గ్రాడ్యూటీ యాక్ట్ ప్రకారం అమలు చేయాలని, సంఘాల లాభ నష్టాలతో సంబంధం లేకుండా ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలని నినాదాలు చేశారు. 2019 తర్వాత చేరిన ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ విరమణ వయసు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. ధర్నాకు సీఐటీయూ నాయకులు బి.వెంకటేశ్వరరావు, పంతంగి శ్రీనివాసరావు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసి జిల్లా నాయకులు బొల్లినేని రఘు, నన్నపనేని రామారావు, వేముల కష్ణారావు, కోలా సూర్యారావు తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** పట్టణంలోని కేడిసిసి బ్రాంచ్ కార్యాలయం ముందు బ్రాంచ్ పరిధిలోని ఏడు సహకార సంఘాల ఉద్యోగులు ధర్నాలో పాల్గొన్నారు. సిఐటియు జగ్గయ్యపేట మండల గౌరవ అధ్యక్షురాలు సోమోజు నాగమణి ఉద్యోగులకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు


మైలవరంలో...

కోటా కృష్ణ, రావెళ్ల శేషు, షేక్ గౌస్‌మియా, సహకార సంఘ ఉద్యోగులు నారాయణరావు తదితరులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నం బ్రాంచ్ వద్ద జరిగిన ధర్నాలో నాయకులు మాట్లాడుతూ జీవో నెంబర్ 36 వెంటనే అమలు చేసి ఉద్యోగులకు ప్రొసీడింగ్ ఇచ్చి డిఎల్ఎస్ఎఫ్ ఏర్పాటుతో జీతభత్యాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. **కంచికచర్ల:** స్థానిక కెడిసిసి బ్యాంకు బ్రాంచ్ వద్ద సహకార సంఘాల ఉద్యోగులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా సహకార సంఘాల సిబ్బంది పాల్గొన్నారు.


తిరువూరులో...

పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: చిల్లకల్లు క్లస్టర్ పరిధిలోని 2025-26 ఆర్థిక సంవత్సరానికి రెండో విడతగా నాలుగు నెలలకు బోనస్ నిమిత్తం రూ.1.20 కోట్లు సోమవారం చిల్లకల్లు కళ్యాణ మండపంలో చైర్మన్ చలసాని ఆంజనేయులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాభసాటి పశు పోషణకు ఖర్చు తగ్గించే విధంగా హెడ్జ్ లూసర్న్, జ్యూరీ గడ్డి, సూపర్ నేపియర్ వంటి పశుగ్రాసాలను పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ పాలకవర్గ సభ్యులు నెలకుదుటి నాగేశ్వరరావు, ఇంజనీర్



రామారావు, ట్రస్టు సభ్యులు కోకా వెంకటేశ్వరరావు, మాధవరావు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఈ నెల 4వ తేదీ రాత్రి ధర్మవరప్పాడు తండా వద్ద రాంకో ఫ్యాక్టరీ పక్కన లేబర్ కాలనీకి వెళ్లే రోడ్డులోని పొలాల్లో జరిగిన మద్యం పార్టీలో విజయవాడకు చెందిన యువకుడు అలవాల నవీన్‌రెడ్డి దారుణ హత్యకు గురయ్యాడు. ఈ కేసులో నిందితుడైన పిల్ల సాయిని సోమవారం అరెస్టు చేశారు. పట్టణంలోని సిఐ కార్యాలయంలో డీసీపీ లక్ష్మీనారాయణ, నందిగామ ఏసిపి తిలక్, జగ్గయ్యపేట సిఐ వెంకటేశ్వర్లు వివరాలు తెలిపారు. చిల్లకల్లు గ్రామానికి చెందిన ఇనపనూరి అన్వేష్ ఏర్పాటు చేసిన పార్టీలో పిల్ల సాయి, నవీన్‌రెడ్డికి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. సాయి బీర్ బాటిల్‌తో నవీన్ గొంతుపై పొడవడంతో మరణించాడు. సిఐ వెంకటేశ్వర్లు సిబ్బందితో కలిసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.



రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ బెంజ్ సర్కిల్ పాత ఫ్లై ఓవర్ మహనాడు నుండి స్క్రూ బ్రిడ్జ్‌కి వెళ్లే మార్గంలో సోమవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగిన సమయంలో లారీ కిందకు ఒక మోటార్ సైకిలిస్ట్ టైర్ కిందకు వెళ్లిపోయాడు. వెంటనే విషయం తెలుసుకున్న ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రవికుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించాడు. క్షతగాత్రుడిని బయటకు లాగి కంట్రోల్ రూంకు విషయం తెలిపాడు. అంబులెన్స్ కోసం వేచి చూడకుండా అటుగా వస్తున్న ఒక ఆటోలో స్వయంగా ఎక్కించి గవర్నమెంట్ ఆసుపత్రికి ట్రాఫిక్‌ను క్లియర్ చేసుకుంటూ ఆఘమేఘాల మీద క్షతగాత్రుడిని తరలించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందిస్తూ ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడిన ఇన్స్పెక్టర్ రవికుమార్‌ను, సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

సోనీ ఎఎల్‌సిఈ-7వి ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: సోనీ ఐదో తరం ఏఎల్సీఈ-7వి ఆవిష్కరించిందని సోనీ రీజినల్ ఇంచార్జ్ జె.రామ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 33 ఎంపితో కొత్తగా అభివృద్ధి చేయబడిన, పాక్షికంగా స్టాక్ చేయబడిన ఎక్స్మోర్ ఆర్ఎస్ సిఎంవోఎస్ ఇమేజ్ సెన్సార్ ద్వారా శక్తిని అందిస్తుందన్నారు. ప్రసిద్ధ ఆల్ఫా 7 ఫుల్-ఫ్రేమ్ మిర్రర్‌లెస్ లైనప్‌లో ఇది తీర్చిదిద్దబడిందని తెలిపారు. కొత్త ఇమేజ్ ప్రాసెసింగ్ ఇంజిన్ బియాంజ్ ఎక్స్ఆర్2 తాజా ఆల్ఫా సిరీస్ ఏఐ ప్రాసెసింగ్ యూనిట్ ఫంక్షన్‌లను కలిగి ఉంటుందని తెలిపారు. ఐఎల్సీఈ-7వి రియల్-టైమ్ ట్రాకింగ్, వేగం, స్థిరమైన రంగు ఖచ్చితత్వం, స్టిల్ క్యాప్చర్ అందిస్తుందన్నారు.

కాలుష్యాన్ని నివారించాలని రోడ్డెక్కిన ప్రజలు

ప్రజాశక్తి జగ్గయ్యపేట: జగ్గయ్యపేట పట్టణం, చుట్టుపక్కల ప్రాంతాల్లో కెమికల్ ఫ్యాక్టరీల కాలుష్యాన్ని నివారించాలని శాంతినగర్, విష్ణు ప్రియా నగర్, ఆటోనగర్, డివిఆర్ నగర్ ప్రాంత ప్రజలు సోమవారం జగ్గయ్యపేట షేర్ మహ్మద్‌పేట రోడ్డుపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ రాత్రిపూట విషవాయువులతో ఊపిరాడటంలేదని వాపోయారు. గత 15 సంవత్సరాలుగా కాలుష్యం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్, జగ్గయ్యపేట సిఐ సి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది సంఘటన స్థలం వద్దకు వచ్చారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ ఆటోనగర్ ప్రాంతంలో ఉన్న కాలుష్యకారక పరిశ్రమలను ఇప్పటికే గుర్తించామని, వాటిపై తక్షణ చర్యలు తీసుకునే విధంగా సంబంధిత అధికారులను అప్రమత్తం చేస్తున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఉన్నతాధికారులకు, జిల్లా కలెక్టర్‌కు ఈ విషయాన్ని అధికారికంగా తెలియజేసి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడానికి అవసరమైన చర్యలు వేగవంతం చేస్తామన్నారు. ప్రజలకు మద్దతు తెలిపిన సిపిఎం మండల పట్టణ కార్యదర్శి ఎస్.నాగమణి మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణం, షేర్ ముహమ్మద్ పేట గ్రామ సమీపంలోని


ఎమ్మెల్యేకు సమస్యను వివరిస్తున్న సిపిఎం నాయకులు


నిరసన తెలుపుతున్న ప్రజలు

ఆటోనగర్ పరిశ్రమల నుండి కాలుష్యంతో ప్రజలు రోగాల పాడిన పడుతున్నారని, ఆయా పరిశ్రమలు తొలగించాలని అన్నారు. పరిశ్రమల వల్ల సాయి నగర్, శాంతినగర్, విష్ణు ప్రియ నగర్ డివిఆర్ నగర్ వంటి ప్రాంతాల్లోని భూగర్భ జలాలు సైతం కలుషితమై వాడుకోవటానికి సైతం పనికి రాకుండా ఉన్నాయన్నారు. ఫ్యాక్టరీలను తొలగించాలని సిపిఎం ఆధ్వర్యంలో అనేక సంవత్సరాలుగా ఉద్యమం చేయడం జరిగిందని, అయినప్పటికీ అధికారులకు, నాయకులకు చలనం లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో జియాలజిస్ట్ ధరణికోట వెంకటరమణ, గద్య నాని, సిపిఎం నాయకులు కోటా కృష్ణ, రావెళ్ల శేషు, గౌస్‌మియా తదితరులు పాల్గొన్నారు.

బిఫార్మసీ-2 సెమిస్టర్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా విశ్వవిద్యాలయ పరిధిలో అనుబంధ కళాశాలలకు సంబందించి బి ఫార్మసీ -2 సెమిస్టర్ ఫలితాలను సోమవారం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె రాంజీ ఆదేశాల మేరకు విడుదల చేసినట్లు జరిగినదని పరీక్షల నియంత్రణాధికారి డా.పి. వీర బ్రహ్మచారి తెలిపారు. బి ఫార్మసీ -2 సెమిస్టర్ 120 మందీ రాయగా 80.83 శాతం ఉత్తీర్ణులయ్యారని తెలియజేశారు. పునఃమూల్యాంకనం కొరకు దరఖాస్తు ఈ నెల18 2025 వరకు వెబ్సైట్ లో సూచించిన రుసుమును చెల్లించి దరఖాస్తు చేసుకొనవచ్చని తెలిపారు. పునః మూల్యాంకన పూర్తి వివరాలను వెబ్సైట్ లో www.kru.ac.in పొందుపరచినట్లు తెలిపారు.

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండలం లోని తేలప్రోలు ఉషా రామా ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం డ్రగ్స్‌కు వ్యతిరేఖంగా నిర్వహించే వారోత్సవాల ప్రత్యేక కార్యక్రమం సోమవారం నారయ అప్పారావుపేటలో గ్రామ సర్పంచ్ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఈ సమాజ అభివృద్ధి యువత చేతిలో ఉందని అలాంటి యువత నేడు అత్యదికంగా మద్యం, సిగరెట్, డ్రగ్స లాంటి వాటికి బానిసలుగా మారి జీవితాన్ని నాశనం చేసుకుం టున్నారన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేఖంగా ఉషా రామా కళాశాల విద్యార్థులు ప్రచారం చేయడం అభినందనీయం అని ప్రశంసించారు. అనంతరం విద్యార్థులు గ్రామ ప్రధాన వీదులలో యాంటీ-డ్రగ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వి. శ్రీహరి బాబు, ఎన్ఎస్ఎస్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంద్ర బస్సు ప్రయాణీకులకు రాయితీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : నాగాయలంక నుండి అవనిగడ్డ, పామర్రు మీదుగా బిహెచ్ఈ ఎల్‌కు నడుపుతున్న ఇంద్ర సర్వీస్ బస్‌ఛార్జీ సోమవారం నుండి ఈనెల 30వ తేదీ వరకు పదిశాతం తగ్గించనున్నట్లు డిపో మేనేజర్ కే .హనుమంతరావు తెలిపారు. సోమవారం ఆయన అవనిగడ్డలో విలేకరులతో మాట్లాడుతూ నాగాయలంక నుండి బిహెచ్ఇఎల్ కు ఇప్పుడున్న రూ 910 చార్జీని రూ 830 తగ్గించామన్నారు. అందువల్ల అవనిగడ్డ, దివిసీమ పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ కోరారు.

వాలీబాల్ జట్టుకు కెయు ఇంజినీరింగ్ విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి- మచిలీపట్నంరూరల్ : వాలీబాల్ జట్టుకు కృష్ణా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి ఎంపికయ్యాడు. డిసెంబర్ 10 నుంచి 14 వరకు కాకినాడ జెఎన్టియు ఆధ్వర్యంలో జరిగే దక్షిణ భారత వాలీబాల్ పురుషుల టోర్నమెంట్‌కు కృష్ణా విశ్వవిద్యా లయ వాలీబాల్ జట్టులో మూడవ సంవత్సరం కెయూ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి జి. మహేష్‌బాబు ఆడనున్నాడు. జట్టుకు ఎంపికైన విద్యార్థిని కళాశాల ప్రిన్సిపల్ డా. ఆర్ విజయ్ కుమారి, వ్యాయామ ఉపాధ్యాయుడు డాక్టర్ పర్చూరి గోపి అభినందించారు.

ఆరు గ్రామపంచాయతీలకు ఐఎస్ఓ ధృవీకరణ పత్రాలు అందజేత


సర్టిఫికెట్లు అందిస్తున్న కలెక్టర్, పక్కన డిపిఓ అరుణ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించినందుకు జిల్లా పంచాయతీ అధికారి డాక్టర్ జె అరుణ ఆధ్వర్యంలో ఆరు గ్రామ పంచాయతీలకు ఐఎస్ఓ 90001 ధ్రువీకరణ పత్రాలు రాగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సంబంధిత గ్రామపంచాయతీల ఈవోలు అందుకున్నారు. వాటిలో ఆత్కూరు గ్రామం ఈ-పంచాయతీ సుపరిపాలన అందించడంలో, కేసరపల్లి గ్రామం కాఫీ షాప్ ద్వారా సొంతంగా రెవెన్యూ సాధించుటలో, బాపులపాడు స్వచ్ఛరథం నిర్వహణలో, పునాదిపాడు గ్రామం చెత్త నుండి సంపద తయారీలో, నాగాయలంక గ్రామం ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాల యాజమాన్య యూనిట్ నిర్వహణలో ఆదర్శంగా నిలవడంతో ఈ ఐఎస్ఓ ధ్రువీ కరణ పత్రాలు పొందగలిగాయి. గ్రామపంచాయతీలు ఐఎస్ఓ ధ్రువీకరణ పత్రాలు పొందడంలో నాయకత్వం వహించి విశేషంగా కృషి చేసిన డిపిఓ డాక్టర్ జె అరుణను, పంచాయతీల ఈవోలను కలెక్టర్ అభినందించారు.

అనాధ పిల్లలకు ఆరోగ్య కార్డులు అందజేత



ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : అనాధ పిల్లలకు ఆరోగ్య పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఎన్టీఆర్ వైద్య సేవల అమత ఆరోగ్య పథకం కింద 17 అనాధ ఆశ్రమాలకు చెందిన 82 మంది అనాధ పిల్లలకు జిల్లా కలెక్టర్ ఆరోగ్య కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన ఈ ఆరోగ్య కార్డుల ద్వారా ఆరోగ్యశ్రీ కార్డుల మాదిరిగానే అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో ఉచితంగా వైద్య చికిత్సలు పొందవచ్చన్నారు. ఈ కార్డులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ యుగంధర్, ఎన్టీఆర్ వైద్య సేవల జిల్లా సమన్వయకర్త డాక్టర్ సతీష్, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి పలువురు అనాధ పిల్లలు పాల్గొన్నారు.

స్వచ్ఛరథం పరిశీలన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని అంగలూరు గ్రామంలో పాత సామాన్లకు నిత్యవసర సరుకులు అందించే స్వచ్ఛరథాన్ని ఎంపీడీవో మహమ్మద్ ఇమ్రాన్ సోమవారం పరిశీలించారు. స్వచ్ఛ రథం పనితీరు, గ్రామస్తులకు అందుతున్న సానిటేషన్ సేవల అమలు విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు డ్రై వేస్ట్ (ప్లాస్టిక్, ఇనుము, కార్డ్‌బోర్డు, లోహ వస్తువులు మొదలైనవి) ను మాత్రమే స్వచ్ఛ రథానికి అప్పగించాలని సూచించారు. స్వచ్ఛ రథం ద్వారా సేకరించే డ్రై వేస్ట్‌కు బదులుగా గ్రామ ప్రజలు నిత్యావసర వస్తువులను పొందగలిగే బార్టర్ విధానం గ్రామస్థుల్లో మంచి స్పందన లభించింద న్నారు. చంద్రాల గ్రామ కార్యదర్శి బి రాజేంద్ర, పంచాయతీ సిబ్బంది ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కౌతవరం-డోకిపర్రు రోడ్డుకు మహర్దశ



ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) చొర వతో కౌతవరం-డోకి పర్రు రోడ్డుకు మోక్షం వచ్చి మహర్దశ పట్టింది. ప్రభుత్వానికి మెయిల్ సంస్థ వారు ఏళ్ల తరబడి అనేక గ్రామాల ప్రజల ఇక్కట్లను విన్నవిం చటంతో తారురోడ్డును నిర్మించారు. ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతున్న ఆనేక ప్రాంతాల ప్రజలు ఈ రోడ్డు నిర్మాణంతో మెయిల్ అధినేత, భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త పురిటిపాటి వేంకట కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఏళ్ల తరబడి ఈ రోడ్డు నిర్మాణం పరిస్థితి అగమ్య గోచరంగానే తయారయ్యిందన్నారు. కృష్ణారెడ్డి చొరవతో అనేక గ్రామాల ప్రజలకు దారి ఏర్పడిందని ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

చలసాని గోపికి ప్రముఖుల పరామర్శ

ప్రజాశక్తి-పామర్రు : మండల పరిధిలోని పెదమద్దాలి గ్రామంలో ప్రముఖ సినీ నిర్మాత చలసాని గోపి కుమారుడు చలసాని రామ్ బ్రహ్మచౌదరి పెద్దకర్మ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని శివనాథ్ (చిన్ని) గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : పదవ తరగతి విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించాలంటే అందుకు ఉపాధ్యా యులు తోడ్పాటు అందించాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు సూచిం చారు. సోమవారం అవనిగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వెంకటేశ్వర్లు పదోతరగతి విద్యార్థులతో, ఉపాధ్యాయులతో కలసి మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ రూపొందించిన పదవ తరగతి స్టడీ మెటీరియల్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రధానోపాధ్యాయులు నాగమల్లేశ్వరరావు, పాఠశాల సిబ్బంది, రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం. హనుమంతరావు, యుటిఎఫ్ ఆఫీస్ మేనేజర్ మూర్తి, శిరీష, జిల్లా ప్రధాన కార్యదర్శి బి కనకారావు, అవనిగడ్డ మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్. పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదివి సైన్యంలో చేరి వీరమరణం పొందిన జవాన్ షేక్ హాజీ హుస్సేన్ కు నివాళులర్పించారు.


అవనిగడ్డలో విద్యార్థులకు మెటీరియల్ అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-మొవ్వ: మొవ్వ మండలం లోని నిడుమోలు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్‌లో 10వ తరగతి చదువుతున్న 43 మంది విద్యార్థినీవిద్యార్థులకు అదే పాఠశాలలో మ్యాథ్స్ టీచర్ గా పనిచేస్తున్న యుటిఎఫ్ మొవ్వ మండల సహాధ్యక్షురాలు యస్.నీలిమ యుటిఫ్ చే ముద్రించిన ఎస్ఎస్సి స్టడీ మెటిరీయల్‌ను సోమవారం విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ, పాఠశాల ఉఫాధ్యాయులు, యుటిఎఫ్ కార్యకర్తలు మంజూష, ఎ రాజేంద్ర ప్రసాద్, జి బాబు, ఎ.యస్.యస్.కుమార్ పాల్గొన్నారు.

రాపిడ్ రెస్పాన్స్ టీం ఏర్పాటు

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : ఇటీవల ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న స్క్రబ్ టైఫస్ వైరస్ కేసులు జిల్లాలో నమోదు అవుతున్న పరిస్థితుల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు గాను రాపిడ్ రెస్పాన్స్ టీం ఏర్పాటు చేసినట్లు సర్వజన ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ ఆశాలత తెలిపారు. ఈ వైరస్ పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించేందుకు, వైరస్ బారిన పడకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఎటువంటి అవగాహన కల్పిస్తున్నారని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వి రామకష్ణయ్య పంపిన నోటీసుకి ఆమె సమాధానం ఇస్తూ జిల్లా కేంద్రంలో ఉన్న సర్వజన ఆస్పత్రిలో డాక్టర్ నివేదిత ఆధ్వర్యంలో డాక్టర్ సివిహ, డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ దుర్గా రాణిలతో కూడిన ప్రత్యేక బృందాన్ని స్క్రబ్ టైఫస్ వైరస్ బాధితులకు వైద్య సేవలు అందించే నిమిత్తం నియమించినట్లు స్పష్టం చేశారు.

విద్యార్థిని శ్రీదివ్యకు అభినందనలు



ప్రజాశక్తి-పామర్రు : జమాతే ఇ ఇస్లామి హింద్ సంస్థవారు "రైట్స్ ఆఫ్ నైబర్స్" అంశంపై మండల స్థాయిలో నిర్వహిం చిన వ్యాసరచన పోటీలలో స్థానిక ఏఎన్ఎం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కి చెందిన విద్యార్థిని సిహెచ్ శ్రీదివ్య తన ప్రతిభతో ప్రథమ స్థానం సాధించింది. పామర్రుకు చెందిన జేజే హెచ్ సంస్థ వారు శ్రీదివ్యకు 2వేల రూపాయల నగదు ప్రశంసా పత్రం మేమంటోనిచ్చి సత్కరిం చారు. స్కూల్ కరస్పాండెంట్ ఏ.పూర్ణచం ద్రారెడ్డి, హెచ్ఎం సామ్యూల్ అధ్యాపక బృందం శ్రీదివ్యను అభినందించారు.

ధాన్యం కొనుగోలులో జాప్యంతో ఇబ్బందులు



ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండలంలో రైతులు వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో మిల్లర్లు జాప్యం చేయ డంతో అన్నదాతలు ఇబ్బంది పడుతున్నారు. తేమశాతం 17 ఉంటే 1780కి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు కోడూరు మండలంలో అవి అమలు కావడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. కోడూరు శివారు యర్రారెడ్డిపాలెం గ్రామానికి చెందిన రెంద్రోత్తు రామాంజనేయులు అనే రైతు కోత కోసి పది రోజులు పైన కావస్తుంది. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేస్తారని ధాన్యాన్ని ఆరబెట్టి రైతు సేవా కేంద్రాల వద్దకు తీసుకు వెళ్లినప్పటికీ మిల్లర్లు తేమ శాతం తక్కువ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయటం లేదని అధికారులు తెలిపారన్నారు. ఈ విషయంపై కోడూరు మండలంలో ఈనెల 4వ తేదీన జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కి వినతి పత్రం అందించినప్పటికీ నేటి వరకు ధాన్యాన్ని కొనుగోలు చెయ్యలేదని రైతు రామాంజనేయులు వాపోతున్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు రావెళ్ళ కృష్ణ సేవా సమితి సహాయం

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీ శివారు రామానగరం కుమ్మరిబజారులో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన యర్రారపు వీరాంజనేయులు కుటుంబానికి రావెళ్ల కృష్ణ సేవా సమితి చైర్మన్ రావెళ్ల ఉదయకుమార్ రూ పది వేలు ఆర్థిక సాయం బాధితుని గృహం వద్ద సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు గొరిపర్తి సుబ్బారావు,సేవా సమితి కార్యదర్శి రావెళ్ళ విజయ్, ఉప్పాల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



ప్రజల నుంచి అర్జీలు స్వీకరణ



అర్జీలు స్వీకరిస్తున్న ఇన్చార్జి కలెక్టర్ ఇలక్కియ

ప్రజాశక్తి-విజయవాడ: సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్‌కు ప్రజల నుంచి 162 అర్జీలు అందాయని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ చెప్పారు. స్థానిక కలెక్టరేట్లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన అనంతరం ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో జాప్యం ఉండరాదన్నారు. అర్జీ దారుకు సత్వర, సంతప్తికర పరిష్కారం లభించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. 162 అర్జీలలో నేరుగా 96, ఆన్లైన్లో 66 అర్జీలు వచ్చాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎం.లక్ష్మీనరసింహం, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జ్యోతి పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారానికి అధికారులు దృష్టి సారించాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. విఎంసిలో ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం సోమవారం జరిగింది. ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయాల్లో జరిగే పరిష్కార వేదికను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షిస్తూ మూడు కార్యాలయాల అధికారులతో గత వారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో పరిష్కరించిన దరఖాస్తులపై సమీక్షించారు. మున్సిపల్ సేవల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పురమిత్ర యాప్‌లో స్వీకరించిన ఫిర్యాదులను, అధికారులు పరిష్కరించిన తీరును సమీక్షించారు. ఎప్పటికప్పుడు పురమిత్ర ఫిర్యాదులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన ప్రతి ఫిర్యాదులో నాణ్యమైన,



పిజిఆర్ఎస్‌పై సమీక్షిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

శాశ్వతమైన పరిష్కారం అందించాలని, ప్రజలకు పరిష్కారం చూపించాలే తప్ప వేరే శాఖపై సమస్యను మళ్లించకూడదని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 25 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని నగర పోలీసు కమిషనర్ రాజశేఖర్‌బాబు ఆయా స్టేషన్ల సిఐలను ఆదేశించారు. నగరపోలీసు కమిషనర్ కార్యాలయంలో సోమవారం ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. డిసిపి ప్రసాద్, ఏడిసిపి రాజారావు కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 82 ఫిర్యాదులందాయి.

భవానీ దీక్షల విరమణ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: దుర్గగుడిలో జరగబోయే భవానీ దీక్షల విరమణ ఏర్పాట్లను రెవెన్యూ డివిజనల్ అధికారి కావూరి చైతన్య, ఈవో శీనా నాయక్‌తో సోమవారం పరిశీలించారు. దీక్షాదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇరుముడి సమర్పించే భవానీల కోసం ఏర్పాటు చేసే హోమ గుండాల ప్రాంతాన్ని పరిశీలించి, అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దృష్టి సారించాలన్నారు. యాత్రికులకు నిరంతరాయంగా అన్నప్రసాదం అందించే ప్రదేశాన్ని, వసతులను తనిఖీ చేశారు. లడ్డు పోటు ప్రసాదం తయారీ, పంపిణీ కేంద్రాలను పరిశీలించి, నాణ్యత, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.



ప్లాస్టిక్ నివారణపై ర్యాలీ



ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: శివపురం గ్రామంలో ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ సోమవారం నిర్వహించారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల బాపట్లకు చెందిన విద్యార్థులు ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రదర్శన నిర్వహించారు.

కళ్లజోళ్లు పంపిణీ

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో పెనుగంచిప్రోలుకు చెందిన 193 మందికి కంటి ఆపరేషన్ నిర్వహించారు. వీరికి ఫౌండేషన్ ద్వారా మంజూరైన కళ్లజోళ్లను మండల టిడిపి అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి జిల్లేపల్లి సుధీర్‌బాబు, సతీష్, కాకాని బ్రహ్మం పాల్గొన్నారు.

దుర్గగుడి హుండీల ఆదాయం రూ.5.22 కోట్లు

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థాన హుండీల లెక్కింపు కార్యక్రమం సోమవారం జరిగింది. మల్లికార్జున మహా మండపం ఆరో అంతస్తులో గడిచిన 26 రోజులలో హుండీలలో సమర్పించుకున్న కానుకలను దుర్గగుడి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ సమక్షంలో లెక్కించారు. రూ.5,22,18,647 నగదు, 415 గ్రాములు బంగారం, వెండి 7.465 కిలోలు లభించినట్లు అధికారులు తెలిపారు.

మానసిక ఆరోగ్యంపై అవగాహన

ప్రజాశక్తి-వత్సవాయి: సమగ్ర శిక్ష ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా బాలికల అభివృద్ధి విశ్వభారతి ఆదేశాలు మేరకు పిఎంటి స్టేట్ కోఆర్డినేటర్ దివ్య సూచనలతో వత్సవాయి మండలంలో జిల్లా క్యారీలో కౌన్సిల్ డాక్టర్ బావిశెట్టి రమేష్ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరోగ్యం పై అవగాహన కల్పించారు విద్యార్థులు ఏమైనా మానసిక ఇబ్బందులు పడితే టెల్లి మానస్ టోల్ ఫ్రీ నెంబర్14416 నెంబర్‌కు కాల్ చేయాలని సూచించారు కార్యక్రమంలో చిత్రాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కోలాటం

ప్రజాశక్తి-నందిగామ: సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ నందిగామలో ఆదివారం రాత్రి నిర్వహించిన కోలాట నృత్యాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. నందిగామ డివిఆర్ కాలనీ 17వ వార్డు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద కోలాటం, డిజె పాటలు, ఆట పాటలు నిర్వహించారు. ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు మన్నెం తిరుమలదేవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, ఆశా వర్కర్ల సంఘం జిల్లా కార్యదర్శి కమల, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా నాయకులు మహేశ్వర వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్, బార్ అసోసియేషన్ అద్దంకి మణిబాబు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సయ్యద్ ఖాసిం, కర్రి వెంకటేశ్వరరావు, న్యాయవాదులు కొమ్మినేని మౌలేశ్వరరావు పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచాలి



ప్రజలతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సత్యబాబు

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు తన డివిజన్ పర్యటనలో భాగంగా సోమవారం 170 సచివాలయం ప్రాంత పరిధిలోని నన్నేసాహె వీధి, అప్పలస్వామి, బంక కామరాజు వీధి, గుణబత్తుల అచ్చయ్య వీధి, పరశురామయ్య వీధిలో పర్యటించారు. దోమల సమస్యను పరిష్కరించాలని, శానిటేషన్ మెరుగుపరచాలని, మంచినీరు పరిశుభ్రంగా ఇవ్వాలని ప్రజలు కోరారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ మెరుగుపరిచేందుకు తగినంత సిబ్బందిని పెంచాలన్నారు. డివిజన్లో మంచినీటి వాటర్ లైన్ మార్పు చేయాలని తాగునీటి కాలుష్యాన్ని నివారించాలని కౌన్సిల్లో ప్రతిపాదనలు చేయడం జరిగిందని తెలిపారు. బిల్లులు బకాయిల వల్ల నగరపాలక సంస్థలో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని తెలిపారు. ప్రజా సమస్యలను 10న జరిగే కౌన్సిల్లో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ జి.దుర్గాప్రసాద్, సెక్రటరీ సురేష్, డివిజన్ నాయకులు సుబ్రహ్మణ్యం, చందు తదితరులు పాల్గొన్నారు.




ఆరోగ్య పరిరక్షణపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: ఆరోగ్యం పరిరక్షణపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని అమ్మ హాస్పిటల్ డాక్టర్ శ్రీ లక్ష్మి తెలిపారు. సోమవారం సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సితార జంక్షన్ సమీపంలోని జేఎన్ఆర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్లో విద్యార్థినులకు ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినుల ఆరోగ్యంపై వగాహన అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, సుజనా ఫౌండేషన్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ పైలా సురేష్, సుజనా ఫౌండేషన్ హెల్త్ కోఆర్డినేటర్ వెంకటరమణ, స్కూల్ ప్రిన్సిపాల్ రవి తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన శివనాథ్

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : రాబోయే పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని యాత్రికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పుష్కర స్నానం, అమ్మవారి దర్శనం జరిగేలా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి పనులపై ఎంపీ కేశినేని శివనాథ్ దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో చర్చించారు. సోమవారం తాడేపల్లిలోని మంత్రి నివాసంలో ఆయనతో ఎంపి భేటీ అయ్యారు. పుష్కర సమయంలో మౌళిక సదుపాయాలు, వెయిటింగ్ హాల్స్ నిర్మాణం, పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న పాల్గొన్నారు.



నాగుల్‌మీరాను కలిసిన టిడిపి నేతలు

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, నూర్ బాషా, దూదేకుల సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నాగుల్‌మీరాను 50 వ డివిజన్ టిడిపి నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మెమొంటో అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ అధ్యక్షులు కుప్పుల అరుణ శ్రీ, కుప్పుల గంగాధర్, యాట్ల ప్రసాద్, కాళ్ల ఈశ్వరరావు పాల్గొన్నారు.



47వ డివిజన్ అభివృద్ధిపై దృష్టి : నాగోతి

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: 47వ డివిజన్ కొండ ప్రాంతం అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తున్నట్లు డివిజన్ టిడిపి అధ్యక్షులు నాగోతి రామారావు పేర్కొన్నారు. సోమవారం కొండ ప్రాంతంలో దెబ్బతిని ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాలకు మరమ్మతులు చేపట్టడం జరిగిందని తెలిపారు. కరెంటు స్తంభాలు చివరి భాగాన తుప్పుపట్టి వంకర తిరిగి ఇల్లు ఉన్న వైపుకు ఒరిగి ప్రమాదకరంగా మారిన పరిస్థితులను విద్యుత్ శాఖ ఏఈ జానీ బాష దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. దీనిపై విద్యుత్ అధికారులు సకాలంలో స్పందించారని చెప్పారు.



అంబేద్కర్‌కు నివాళి

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: డా.బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ నాయకులు నివాళు లర్పించారు. విజయవాడ డివిజన్ రైల్వే మేనేజర్ మోహిత్ సోనకియా, అడిషనల్ డివిజనల్ రైల్వే మేనేజర్లు పి.ఇ.ఎడ్విన్, శ్రీనివాసరావు కొండాతో పాటు అన్ని శాఖల అధికారులు, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఎంఎల్ఎ గన్‌మెన్ దౌర్జన్యం

ప్రజాశక్తి-మైలవరం: ఎంఎల్ఎ గన్‌మెన్ మంది మార్బలంతో వచ్చి మైలవరంలో హల్‌చల్ చేశాడు. మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ గన్మెన్ మరుసుమల్లి గ్రామానికి చెందిన మోదుగు వేణు తండ్రి శ్రీనివాసరావు కలప వ్యాపారం చేస్తుండేవారు. మైలవరానికి చెందిన కార్పెంటర్ షేక్ గాల్షిద్ కలప నిమిత్తం ఐదు వేల రూపాయలను శ్రీనివాసరావుకు గత నెలలో ఇచ్చాడు. డబ్బులు ఇచ్చినా కలప ఇవ్వకపోవడంతో ఆదివారం ఇద్దరి మధ్య మాటమాట పెరిగి గొడవ అయ్యింది. ఈ విషయాన్ని గుండుపల్లిలో ఉంటున్న ఎమ్మెల్యే గన్మెన్ వేణుకు సమాచారం ఇచ్చారు. దీంతో వేణు ఆదివారం సాయంత్రం మంది మార్బలంతో నూజివీడు రోడ్‌లోని ఆల్ఫా హోటల్ సమీపంలో గాల్షిద్‌పై దాడికి దిగాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఇరుగ్రూపుల వారిని పోలీస్‌స్టేషన్కు తీసుకువెళ్లి రాజీ కుదిర్చినట్లు సమాచారం.



ఎమ్మెల్యే గన్మెన్ వేణుపై గతంలో కూడా పలు ఆరోపణలు ఉన్నాయి. పుల్లూరు తండా వెళ్లే రోడ్డులో కాపు కాసి మద్యం తాగుతున్న వారిని బెదిరించి డబ్బులు వసూలు చేసేవాడని ఆరోపణలు ఉన్నాయి. ఒక ప్రజాప్రతినిధికి రక్షణగా ఉండాల్సిన గన్మెన్ వీధి రౌడీలా పది మందిని వేసుకొచ్చి గొడవ చేయటంతో పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

మోటార్ బైక్‌ల దొంగలు అరెస్టు

ప్రజాశక్తి-నందిగామ: మోటారణ్ బైక్‌ల దొంగలను అరెస్టు చేసినట్లు ఎసిపి తిలక్ తెలిపారు. నందిగామ పోలీస్ స్టేషన్-2 మోహన్‌రావు, ఎస్ఐ సూర్య వంశి తమ సిబ్బందితో కలిసి నందిగామ శివారు వైజంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా నిందితులను పట్టుకున్నట్టు తెలిపారు. వారి వద్ద నుంచి మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

సహకార ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-మొవ్వ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక (జేఏసీ) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మండలంలో సోమవారం సహకార సంఘ ఉద్యోగులు మొవ్వ కేడీసీసీ బ్రాంచ్ మేనేజర్ సుధీర్‌కి వినతి పత్రం సమర్పించారు. అనంతరం బ్రాంచ్ ఆఫీస్ ముందు నిరసన తెలిపారు. మండలంలో కాజ, కోసూరు, మొవ్వ, మొవ్వపాలెం, కూచిపూడి, చినముత్తేవి గ్రామాల పరిధిలో ఉన్న పిఎసిఎస్ లో ఉద్యోగులు ఈ నిరసనలో పాల్గొన్నారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఒడుగు గంగాధర్ ప్రసాద్, మొవ్వ మండల కన్వీనర్ కొడాలి శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు, మండల బిల్డింగ్ వర్కర్స్ నాయకులు సుబ్రమణ్యం,మొవ్వ పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు తాతినేని చిన పూర్ణచంద్రరావు, తదితరులు పాల్గొని నిరసన కార్యక్రమానికి మద్దతు ప్రకటించారు. సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక జేఏసీ మొవ్వ మండల నాయకులు పింగళి వెంకటరమణ ,జొన్నలగడ్డ సత్యానారాయణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** సహకార సంఘ బ్యాంకు ఉద్యోగులు బంటుమిల్లి మెయిన్ బ్రాంచ్ ముందు ధర్నా నిర్వహించారు. సిఐటియు, రైతు సంఘం నాయకులు పాల్గొని మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరరావు, లంకదాసుల అజయ్ గోష్, సిఐటియు నాయకులు మాజేటి శివ శ్రీనివాసరావు, వంగల రాజు, ఆకు నూరి వెంకటేశ్వరరావు, బంటుమిల్లి సహార సంఘం సెక్రెటరీ ఉదయ భాస్కర్, లక్ష్మీపురం సహార సంఘం సెక్రెటరీ వాసు మాటలం, నతనయేలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** గుడ్లవల్లేరు కష్ణాజిల్లా సహకార బ్యాంకు వద్ద ఉద్యోగులు సోమవారం ధర్నా నిర్వహించారు. జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి పుల్లేటి నాగ మల్లేశ్వరరావు, మండలంలోని పిఎసిఎస్ ల సీఈఓ లు, సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** ఉయ్యూరు కేడీసీసీ బ్యాంకు బ్రాంచి పరిధి సంఘాల ఉద్యోగులు సోమవారం బిధులు బహిష్కరించి నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. డీసీఎఫ్ ద్వారా నిరవధికంగా జీతభత్యాలు చెల్లించి డ్యూటీ పద్దులు రద్దుచేయాలని కోరారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** మండల కేంద్రమైన మోపిదేవి కేడీసీసీ బ్యాంకు బ్రాంచ్ ఎదుట ప్రాథమిక వ్యవసాయ పరిపర సంఘం (పిఎసిఎస్)ఉద్యోగులు ధర్నా కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కొక్కిలిగడ్డ పిఎసిఎస్ కార్యదర్శి మునిపల్లి నాగ మునీంద్రరావు, ఉద్యోగులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** తోట్లవల్లూరు బ్రాంచ్‌లో తోట్లవల్లూరు మండల పరిధిలోని 5 సంఘాల ఉద్యోగులు ధర్నా చేశారు. భద్రిరాజుపాలెం, చాగంటిపాడు, దేవరపల్లి, నార్త్ వల్లూరు, వల్లూరుపాలెం సంఘాల సిబ్బంది ధర్నాలో పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** కంకిపాడులో సహకార సంఘాల ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. జెఎసి సారధ్యంలో జరిగిన ఈ నిరసనలో సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేసి వినతిపత్రం అందించారు. **ప్రజాశక్తి చల్లపల్లి :** చల్లపల్లి కెడీసీసీ బ్యాంకు ఆవరణలో సహకార సంఘాల ఉద్యోగులు సోమవారం ధర్నా చేపట్టారు. నేతలు తోట కష్ణారావు, చంద్ర రవికుమార్, ఎస్.ఎస్ చక్రపాణి, కంఠమనేని నాగేశ్వరరావు,పుట్టి వెంకటేష్, పి.సోమేశ్వరరావు,వేముల నాగమణి, కోరుకొండ శ్రీనివాసరావు, లంకపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** స్థానిక నీలమహాల్ సమీపంలోని సహకార సంఘ బ్యాంక్ వద్ద ఎపిపిఎసిఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎపిపిఎసిఎస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టిపిఎస్ హనుమంతరావు, యూనియన్ నాయకులు ఎస్ రమేష్, ఎం.హరిష్, వై.సుజాత, ఆశా, తదితరులు పాల్గొన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి పాల్గొని ఉద్యోగులకు మద్ధతు పలికారు.**ప్రజాశక్తి-ఉంగుటూరు - (గన్నవరం)** గన్నవరం, తేలప్రోలు, ఉంగుటూరు, హనుమాన్ జంక్షన్ కేడీసీసీ బ్యాంకుల వద్ద ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఆ యా బ్రాంచ్ పరిధిలో గల పిఎసిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఘంటసాల :** సహకార ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆలిండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఘంటసాల మండల నాయకులు తుమ్మల ఆదినా రాయణ, కొణతం రామకృష్ణ ఆధ్వర్యంలో ఏఐబిఈఏ, సీఐటీయూ సంయుక్త పిలుపు మేరకు ఘంటసాలలో ఉన్న కెడీసీసీ బ్యాంక్ ముందు సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని బ్యాంక్ ఇంచార్డ్ మేనేజర్ మాధవీ లతకు అం దజేశారు. సహకార సంఘాల ఉద్యోగులు, సంఘ నాయకులు పి.వెంకట్రావు. జె.సతీష్, శివపార్వతీ, కె.శ్రీనివాసరావు, ఎం.అర్జునరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మొవ్వలో మాట్లాడుతున్న శీలం నారాయణరావు

అవినీతిపై విచారణకు వినతి

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు మున్సిపాలిటీలో చైర్మన్, కమిషనర్ అవినీతిపై విజిలెన్స్ విజిలెన్స్ విచారణ జరిపించాలని కోరుతూ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణకు వినతిపత్రం సమర్పించినట్టు సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ తెలిపారు. మున్సిపాలిటీలో మోటార్ల వైండింగ్ నిమిత్తం మరమ్మతులు చేయకుండానే లక్షల రూపాయలు ఖర్చుచేసినట్టు, వాటర్ ట్యాంకులు శుభ్రం చేయడానికి, బ్లీచింగ్ నిమిత్తం లక్షల రూపాయలు, తాగునీ రు శుభ్రపరిచేందుకు అవసరమైన లిక్విడ్ క్లోరినేషన్ చేయకుండా బిల్లులు పెట్టి అవి నీతికి పాల్పడ్డారన్నారు. అంతేగాక మొంథా తుపాను సందర్భంగా వాటర్ ట్యాంకుల వద్ద 9 జనరేటర్లకు రోజువారీ అద్దె రూ.3.30 లక్షలు, పారిశుధ్య కార్మికుల రెయిన్కోట్ల నిమిత్తం రూ. 90వేలు, మొంథా తుపాను సందర్భంగా విరిగిన చెట్లు తొలగించేందుకు రూ.4 లక్షలు, రెల్లికాలనీ వాటర్ ట్యాంకు వద్ద మోటార్ స్విచ్ రూము మరమ్మతుల నిమిత్తం రూ.3.75 లక్షలు ఖర్చుచేసినట్టు చూపిస్తూ పెద్దయెత్తున అవినీతికి పాల్పడ్డారన్నారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ విరమించుకోవాలి

ప్రజాశక్తి-ఘంటసాల : వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ అంశాన్ని విరమించుకోవాలని జడ్పీటీసీ తుమ్మల మురళీకృష్ణ అన్నారు. ఘంటసాల మండలం గోగినేనిపాలెం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఆధ్వర్యంలో మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు వేమూరి వెంకట్రావు, గ్రామ సర్పంచ్ కుంపటి సుశీల, వైఎస్సార్సీపీ నేత, ఏఎంసీ మాజీ డైరెక్టర్ కుంపటి శరత్ బాబుల పర్యవేక్షణలో వైద్య కళాశాలు ప్రైవేటీక రణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉప సర్పంచ్ గణపనేని వెంకటేశ్వ రరావు, వార్డు సభ్యులు కె.బసవయ్య. కె. రాజ్యలక్ష్మి, కార్యకర్తలు కె.రాము, కె.పోతురాజు, కె.లక్ష్మణ్, కె.కోటినాగులు, పి.కిషోర్ పాల్గొన్నారు.



విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి-ఘంటసాల : మండలంలోని ఘంట సాల గ్రామంలోని యు.వి.ఆర్ గొర్రెపాటి పాఠశాలలో విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన కల్పించే దిశగా బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ల ఆధ్వర్యంలో ఎన్.ఎస్.ఎస్. స్వచ్ఛంద సేవకులు ప్రత్యేక పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయం ఇతివత్తంగా చిత్రలేఖనం, క్విజ్ పోటీలు జరిగాయి. 6 నుండి 8వ తరగతి విద్యార్థులు ఈ పోటీల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. వ్యవసాయం ఆవశ్యకతను తెలియజేసేలా విద్యార్థులు వేసిన చిత్రాలు ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథులుగా బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ సి. సంధ్యారాణి, డాక్టర్ ఏ.జే. సువర్ణత, మరియు డాక్టర్ జి. విజయ్ కుమార్లు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్. నాగేశ్వరరావు బహుమతులు ప్రదానం చేసి అభినందించారు.

సైనిక కుటుంబాల సంక్షేమానికి విరాళాలు అందించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన సైనికుల కుటుంబాల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరు విరాళాల రూపంలో సహాయం అందించేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. సాయుధ దళాల పతాక దినోత్సవం పురస్కరించుకొని సోమవారం నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి కే కళ్యాణి వీణ ఆధ్వర్యంలో మచిలీపట్నం, పెడన మాజీ సైనికుల సంక్షేమ సంఘం సభ్యుల సమక్షంలో ఎన్సిసి క్యాడేట్లు జిల్లా కలెక్టర్కు గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన దేశ సరిహద్దుల్లో ఎంతో శ్రమకోర్చి సైనికులు పోరాడుతున్నారని, వారి త్యాగం వలన వలన మనమంతా సురక్షితంగా ఉండగలుగు తున్నామన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు తమ వంతు ఆర్థిక సహాయం అందించి సైనిక సంక్షేమ కుటుంబాలను ఆదుకోవాలన్నారు. అనంతరం మీకోసం సమావేశం హాలులో స్టికర్లను ఆవిష్కరించి జిల్లా అధికారులు సిబ్బంది అందరికీ సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్టిక్కరింగ్ చేయించారు. సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు కె ఆర్ ఆర్ సి ఎస్డిసి శ్రీదేవి, ఆర్డిఓ స్వాతి జిల్లా అధికారులు వారికి తోచిన విరాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సైనిక సంక్షేమ శాఖ కార్యాలయ పర్యవేక్షకులు ఈశ్వరరావు మచిలీపట్నం, పెడన మాజీ సైనికుల సంక్షేమ సంఘాల సభ్యులు, ఎన్సిసి క్యాడేట్లు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు లయన్స్‌కు అవార్డులు



ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఉత్తమ సేవలను కనబరిచిన లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరుకు అవార్డులు వచ్చాయి. గతేడాది ఉత్తమ సేవలు అందించిన స్థానిక లయన్స్ క్లబ్ వారికి ఆదివారం రాత్రి విజయవాడ జిల్లా లయన్స్‌లో ఉత్తమ అవార్డులను అందించినట్లు లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వైపీసీ ప్రసాద్ సోమవారం విలేకరులకు తెలిపారు. అవార్డులను అందుకున్న వారిలో లయన్స్ క్లబ్ మాజీ చైర్మన్ నిమ్మగడ్డ శశికళ, లయన్స్ ప్రతినిధులు అడుసుమిల్లి వీరభద్రరావు, కల్యాణపు నవాబు, పుల్లేటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

లైట్లు ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి-గుడ్లవలేరు : గుడ్లవల్లేరు ఫ్లైఓవర్‌పైన విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎండి ఇమ్రాన్‌కు వినతిపత్రాన్ని సోమవారం అందించారు. గత కొన్ని సంవత్సరాలుగా గుడ్లవల్లేరు, కూరాడ, కవుతరం, గ్రామ పంచాయతీల మధ్యలో ఫ్లైఓవర్ కూడా ఒక జన సమర్థమైన కూడలిగా నిత్యం రద్దీగా ఉంటోందన్నారు. రాత్రిపూట ఫ్లై ఓవర్ పైన బస్సులు, లారీలు, బళ్ళు అనేకం నిలపడం వల్ల ఫ్లైఓవర్ పైన లైట్లు లేక చీకటిగా ఉండి ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. కోటప్రోలు నాగు, జాన్ బెన్నీ , పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - నాగాయలంక : గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సెయింట్ జోసెఫ్ హాస్పిటల్ సిబ్బంది సుపీరియర్ సిస్టర్ జోత్స్న ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. నాగాయలంక, పరిసర ప్రాంతాల వారు పాల్గొన్నారు.


శతాధిక వృద్ధురాలు మృతి



ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీ శివారు రామానగరం బీసీ కాలనీకి చెందిన అంబటి సీతమ్మ (101) కన్నుమూశారు. నూరు సంవత్సరాలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్న సీతమ్మ ఆరు నెలలుగా వయోభారంతో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటూ సోమవారం తెల్లవారుజామున మృతిచెందారు. ఎల్ఐసి ప్రముఖులు అంబటి వెంకటేశ్వరావుకు సీతమ్మ మాతృ మూర్తి. ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ ఆకుల హరిప్రసాద్ పలువురు ప్రముఖులు సీతమ్మ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

'ప్రజాశక్తి' స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకురాలు తేరేజమ్మ మృతి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో 'ప్రజాశక్తి' అనే స్వచ్ఛంద సేవా సంస్థను ఏర్పాటు చేసి మహిళలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన తేరేజమ్మ (82) అనారోగ్యంతో మృతిచెందారు. ఆర్‌సియం మిషనరీ సంస్థలో మోజెస్, తేరేజమ్మ పనిచేసేవారు. మోజేస్ ఫాదర్‌గా, తేరే జమ్మ సిస్టర్‌గా ఆర్సీఎం సంస్థలో పనిచేస్తూ అందులో నుండి బయటకు వచ్చి వారు వివాహం చేసుకొని పేద ప్రజలకు, మహిళలకు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 1977 తుఫాను అనంతరం దివిసీమకు వచ్చి ఎదురు మొండి గ్రామంలో గృహాన్ని నిర్మించుకొని ఆ ప్రాంతంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు పది సంవత్సరాలపాటు ఆ గ్రామంలోనే నివాసం ఉన్నారు. అనంతరం అవనిగడ్డలోని 9వ వార్డులో మదర్ తెరిసా పరస్పర సహాయ సహకార సంఘం ఏర్పాటు చేసి కేవలం మహిళలను మాత్రమే అందులో సభ్యులుగా చేర్చుకొని వారి చేత అనేక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ గ్రామాన పొదుపు సంఘాలు పెట్టి మహిళలు పొదుపు చేసుకొనే విధంగా ప్రోత్సహించడంతోపాటు, వారికి గహాలు నిర్మించడం. ఆర్థిక పురోభివద్ధికి తోడ్పాటు అందించేవారు. ఆ విధంగా ప్రజాశక్తి అని విద్యార్థి సంఘాన్ని కూడా ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించారు. ఆమె పలు ప్రజాసంఘాలతో కలసి ప్రజా ఉద్యమాల్లో కూడా భాగస్వాములయ్యారు. సారా వ్యతిరేక ఉద్యమంతో పాటు మహిళలను మూఢవిశ్వాసాల నుండి దూరం చేసి సంఘంలోని దురాచారాలకు వ్యతిరేకంగా చైతన్యం చేసే కార్యక్రమం నిర్వహించారు. తేరే జమ్మ భర్త మోరిసా గతంలోని మరణించగా, వారికి ఒక కుమారుడు ఉండగా ఆయన ఆస్ట్రేలియాలో నివసిస్తున్నారు. తేరే జమ్మ మృతదేహాన్ని అవనిగడ్డలోని సీతాలంక ఆర్సీఎం చర్చిలో ఉంచగా పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ తేరాజమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, మాచవరపు ఆదినారాయణ, లిబరేషన్ పార్టీ నాయకులు బండారు వెంకటేశ్వరరావు తేరే జమ్మకు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.



తేరేజమ్మకు నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ వర్ల

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయంలోని ప్రజావేదికలో గుడివాడ నియోజకవర్గ పరిధిలోని 20 మంది బాధితులకు మంజూరైన రూ.10.05 లక్షల చెక్కులను ఎమ్మెల్యే రాము బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, నాయకులు పంద్రాజు సాంబయ్య, కెవి గిరి, కూటమి నాయకులు పాల్గొన్నారు.



కరాటేలో విజయవాడ విద్యార్థుల ఘన విజయం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: గుంటూరులోని ఎన్‌టిఆర్ మునిసిపల్ ఇండోర్ స్పోర్ట్స్ స్టేడియంలో నిర్వహించిన 23వ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్‌లో విజయవాడకు చెందిన ఛాంపియన్స్ కరాటే అకాడమీ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఛాంపియన్స్ కరాటే అకాడమీ విద్యార్థులు మొత్తం 16 బంగారు పతకాలు, 9 రజత పతకాలు సాధించారని కోచ్ బి.నరసింహారెడ్డి తెలిపారు. విద్యార్థుల కృషి, శ్రమ, క్రమశిక్షణకు ఇది ప్రతిఫలమని తెలిపారు. మున్ముందు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించేలా శిక్షణ అందిస్తామన్నారు.

ప్రత్యేక సేవా శిబిరం

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు శ్రీవాహినీ ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు ముష్టికుంట్ల గ్రామంలో ప్రత్యేక సేవా శిబిరాన్ని సోమవారం మాజీ ఎంపీపి గద్దె వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఏడు రోజుల పాటు నిర్వహించే ఈ శిబిరం ద్వారా అంతర్గత రహదారులకు



ఇరువైపులా ఉన్న కాలువలను పూడిక తీయటం, పిచ్చి మొక్కలు, కంప చెట్లను తొలగించటం, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించటం, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రంగా నాగేంద్రబాబు తెలిపారు. మొదటి రోజు స్వచ్ఛ ఆంధ్ర, ప్రకతి పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు గద్దె అనిల్, సర్పంచ్ గొల్లమందల కోటేశ్వరరావు కళాశాల చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఊటుకూరు సుబ్రహ్మణ్యం, ట్రెజరర్ కిషోర్‌బాబు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు రీజనల్ పాస్టర్స్ ఫెల్లోషిప్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు సోమవారం స్థానిక మునకుళ్ల రోడ్డులో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఫెల్లోషిప్ నాయకులు టి.పుష్పరాజు సెమీ క్రిస్మస్ యొక్క ప్రాధాన్యతను, క్రీస్తు పుట్టుక గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు మామిడి రామకృష్ణ, మంగళగిరి తిరుపతిరావు, సిహెచ్.హనోక్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు స్క్రబ్‌టైఫస్‌పై అవగాహన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి పురపాలక చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు ఆధ్వర్యంలో మైలవరం



నియోజకవర్గం డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ గంగా మధుసూదనరావు కొండపల్లి మునిసిపాలిటీ పారిశుధ్య కార్మికులకు స్క్రబ్‌టైఫస్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదనరావు మాట్లాడుతూ శరీరంపై ఏదైనా కుడితే అక్కడ ఏదైనా మచ్చ వస్తే అశ్రద్ధ చేయవద్దని, వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. తీవ్ర జ్వరం, నీరసం, తలనొప్పి, వణుకు, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు కన్పిస్తాయని, అలాగే కీటకం కాటు వేసిన ప్రాంతంలో నల్లని మచ్చ ఏర్పడుతుందని, జీర్ణ సమస్యలు, శ్వాసకోశ ఇబ్బందులు, చర్మంపై దద్దుర్లు వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. సకాలంలో చికిత్స తీసుకుంటే కోలుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జాకీర్ హుస్సేన్ కళాశాల క్రీడాకారులకు పతకాలు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం


కేరళ రాష్ట్రంలోని త్రిసూర్‌లో ఈ నెల 1 నుండి 5 వరకు నిర్వహించిన అస్మిత ఖేలో ఇండియా మహిళల వెయిట్ లిఫ్టింగ్ సౌత్ జోన్ పోటీలలో తమ కళాశాలకు చెందిన క్రీడాకారులు బంగారు పతకాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జాఫర్ సాదిక్ తెలిపారు. కళాశాల ఆవరణలో సోమవారం జరిగిన అభినందన సభలో క్రీడాకారులను ఆయన సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతున్న వడ్డేపల్లి గాయత్రి 63 కేజీల విభాగంలో, మొదటి సంవత్సరం బికాం చదువుతున్న బీ.ఝాన్సీ 77 కేజీల విభాగంలో స్వర్ణ పతకాలు సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ పోటీలలో ఏడు రాష్ట్రాలకు చెందిన క్రీడాకారిణులు పాల్గొనగా తమ కళాశాలకు చెందిన క్రీడాకారిణిలు ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం వహించి బంగారు పతకాలు సాధించడం గర్వకారణమన్నారు. మధ్యప్రదేశ్ లోని భోపాల్ లో జనవరి 10 నుండి 14 తేదీలలో జరగబోయే సౌత్ జోన్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు కూడా తమ కళాశాలకు చెందిన మొదటి సంవత్సరం బీకాం విద్యార్థి కొండూరు లోకేష్ 71 కేజీల విభాగంలో, బి.రవిచంద్ర కుమార్ 79 కేజీల విభాగంలో, ఎం శివ మణికంఠ 110 కేజీల



విభాగంలో, వడ్డేపల్లి గాయత్రి 63 కేజీల విభాగాలలో, బి ఝాన్సీ 77 కేజీల విభాగంలో కృష్ణా యూనివర్సిటీకి ప్రాతినిధ్యం వహించనున్నారని తెలిపారు. క్రీడాకారులకు కోచ్‌లుగా జి.రవి, స్వామి వ్యవహరించారని తెలిపారు.

బేకర్స్ ఫన్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: గురునానక్ నగర్ కాలనీ ప్రాంత వాసులకు బేకర్స్ ఫన్ నుంచి తాజా బేకరీ ఫుడ్స్, క్రిస్మస్, కొత్త సంవత్సర కేకులు విభిన్న రుచులలో అందుబాటులో ఉంటాయని డైరెక్టరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్, సీనియర్ ఐఏఎస్ అధికారి నారాయణ్ భరత్ గుప్తా చెప్పారు. గురునానక్ నగర్ కాలనీలో కొత్తగా ఏర్పాటు చేసిన బేకర్స్ ఫన్‌ను ఆయన ప్రారంభించారు. బర్త్ డే కేకులు, యానివర్సరీలు, ఇలా ఏ సందర్భానికైనా సరిపోయే వివిధ రకాల కేకులు ఇక్కడ అందుబాటులో ఉంటాయని, పిల్లల నుంచి పెద్దల వరకు అందరికీ నచ్చే ఫ్లేవర్లు ఇక్కడ ఎంచుకోవచ్చని బేకర్స్ ఫన్ డైరెక్టర్ శేషు అన్నారు. ఇప్పటికే కానూరులో తమ శాఖ ఒకటి ఉండగా, ఇప్పుడు గురునానక్ నగర్ కాలనీలో రెండోది ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నగరానికి చెందిన ప్రముఖ న్యూరో సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రమోద్ చలసాని



మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఇప్పటివరకు మంచి బ్రాండెడ్ బేకరీ లేదన్న లోటు ఉండేదని, ఇప్పుడు బేకర్స్ ఫన్ రాకతో అది కూడా తీరిందని తెలిపారు. ఫ్రాంచైజీ యజమాని, పొన్నూరుకు చెందిన దంతవైద్య నిపుణుడు డాక్టర్ బ్రహ్మం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

'నేచర్ అండ్ డ్రీమ్స్' విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: నగరంలోని చిన్నారులకు ఇటీవల నిర్వహించిన 'నేచర్ అండ్ డ్రీమ్స్' డ్రాయింగ్ పోటీ విజేతల బహుమతి ప్రదానోత్సవం గ్లో బై కీర్తిలాల్స్ షోరూమ్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టోర్ మేనేజర్ రవికుమార్ మాట్లాడుతూ 5 నుండి 14 సంవత్సరాల వయసు గల పిల్లలను ప్రకృతి పట్ల వారి భావనలను, వారు ఊహించే కలల ప్రపంచాన్ని చిత్రాల ద్వారా వ్యక్తీకరించేందుకు ఆహ్వానించిన ఈ పోటీకి నగరవాసుల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. ముగ్గురు చిన్న కళాకారులను విజేతలుగా ఎంపిక చేసినట్టు చెప్పారు.





ఫెన్సింగ్ పోటీలకు ఏకత్వ విద్యార్థులు

ప్రజాశక్తి-వీరులపాడు: రాష్ట్ర పాఠశాల క్రీడా సామాఖ్య అండర్-14 బాలబాలికల ఫెన్సింగ్ పోటీలకు ఏకత్వ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయమ విద్యా విభాగాధిపతి, ఫెన్సింగ్ శిక్షకులు విజయ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ ఇటీవల విజయవాడలోని పటమట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన ఎంపికలలో తమ విద్యార్థులు జిల్లా స్థాయిలో విజేతగా నిలిచి నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డి పాలెంలో డిసెంబర్ 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు జరగబోయే రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపికయ్యారని అన్నారు. ఈ సందర్భంగా సోమవారం విద్యార్థులను పాఠశాల ఫౌండర్, డైరెక్టర్ డాక్టర్ అమరనేని మనోజ్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ అమరనేను సింధూర, ఉప ప్రధానోపాధ్యాయులు ఐశ్వర్య సంబశివన్ పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: తిరుమలగిరి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి సోమవారం జగ్గయ్యపేట పట్టణానికి చెందిన గుడిమెట్ల శ్రావణి రూ.31,300 విరాళంగా అందజేశారు. అనంతరం దాతలకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా సిబ్బంది స్వామి వారి ప్రసాదం, శేష వస్త్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు మండలి చైర్మన్ కొమరగిరి రవీంద్ర భరద్వాజ్, ఆలయ సహాయ కమిషనర్ సాంబశివరావు తెలిపారు.

నిఫ్టీ50 ఇండెక్స్ ద్వారా పెట్టుబడి అవకాశాలపై అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా ప్రధాన సూచిక నిఫ్టీ 50 ఇండెక్స్ పని తీరును అనుసరించే పెట్టుబడి అవకాశాలను అందిస్తుందని సంస్థ సిఈవో ఆశిష్ కుమార్ చౌహాన్ అన్నారు. నగరంలోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులు అత్యంత అనుసరించే ఈక్విటీ సూచికలలో నిఫ్టీ 50 ఒకటన్నారు. భారత ఆర్థిక వ్యవస్థలోని 15 కీలక రంగాలను ప్రాతినిధ్యం చేస్తూ ఎన్ఎస్ఈలో జాబితా చేయబడిన 50 లార్జ్-క్యాప్, అధిక లిక్విడిటీ గల కంపెనీలు ఈ సూచికలో ఉంటాయన్నారు. నిఫ్టీ 50ని అనుసరించే 45కిపైగా పాసివ్ ఫండ్లు ఉండగా, అంతర్జాతీయంగా మరొక 22 ఫండ్లు ఈ సూచికను ట్రాక్ చేస్తాయని తెలిపారు.

ఉపాధి హామీ పనులపై గ్రామసభ

ప్రజాశక్తి-వీరులపాడు

నరసింహారావుపాలెంలో ఉపాధి హామీ చట్టం సామాజిక తనిఖీలో భాగంగా సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిఎం వెంకటేశ్వరావు మాట్లాడుతూ పనుల్లో పారదర్శకత, జవాబుదారీతనం, నిధుల సక్రమ వినియోగాన్ని నిర్ధారించడానికి గ్రామసభ నిర్వహించినట్లు చెప్పారు. గ్రామంలో జరిగిన ఉపాధి హామీ పనులను పనులను, నిధుల వినియోగాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రిసోర్స్ పర్సన్ కనకారావు, జిల్లా రిసోర్స్ పర్సన్ శ్యామ్, సర్పంచి బొమ్మిశెట్టి దుర్గాదేవి, పంచాయతీ అధికారి సునీల, సహకార సంఘం చైర్మన్ షేక్ రహీంతుల్లా, భాస్కరరావు, శ్రీనువాసరావు పాల్గొన్నారు.



బాల చైతన్య స్ఫూర్తి ఆటల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: 14వ వార్షికోత్సవ బాల చైతన్య స్ఫూర్తి ఆటల పోటీలను సోమవారం పట్టణంలోని జివిజె హైస్కూల్ ప్రాంగణంలో క్రీడా మహోత్సవాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, శ్రీరాం చిన్నబాబు చేతుల మీదుగా ప్రారంభించారు. వాలీబాల్ కోర్టును ఎమ్మెల్యే రాజగోపాల్, కబడ్డీ కోర్టును మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, కోకో కోర్టును సీఐ వెంకటేశ్వర్లు, కోకో రెండవ కోర్టును డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ శ్యామ్ సుందర్, రెండో కబడ్డీ కోర్టును మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎలమంచిలి రాఘవ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ బాలచైతన్య స్ఫూర్తి ఆటల పోటీల ద్వారా పిల్లల్లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడం మా ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో డివైఈఓ శ్యామ్ సుందర్, సీఐ పి.వెంకటేశ్వర్లు, ఎంఈఓ ఎల్.చిట్టిబాబు, పీడీ ఎం.శ్రీనివాసరావు, మేక వెంకటేశ్వర్లు, కట్టా వెంకట నరసింహారావు, ధూళిపాళ్ల లక్ష్మణరావు, ఎలమంచిలి రాఘవ, గంటేల చక్రవర్తి, కానూరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



ఆటల పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్